సూర్య
నేటి దినపత్రిక
శనివారం
3 ఫిబ్రవరి
2024
పేజీలు 11
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్



## జన్మభూమి కమిటీలతో..

# ప్రజలను వేధించారు

### గొప్ప పథకాలతో చరిత్ర సృష్టించిన జగన్ : రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** మానవత్వంలేని మనిషి చంద్రబాబునాయుడు అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ధ్వజమెత్తారు. గుంటూరు నగరం 32వ డివిజన్‌లో శుక్రవారం మనతో మన రజినమ్మ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శంకర్‌విలాస్ సెంటర్ నుంచి కార్యక్రమం ప్రారంభం అయింది. తొలుత ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించారు. అనంతరం డివిజన్‌లోని పలు వీధుల గుండా మనతో మన రజినమ్మ కార్యక్రమం కొనసాగింది. ఆద్యంత పండుగ వాతావరణంలో నిర్వహించారు. తీన్‌మార్, బాణసంచా మిగతా 2లో

## 403 మంది భారతీయ విద్యార్థులు మృతి

### కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుంది?

### పార్లమెంట్లో ప్రశ్నించిన గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్



(ఫైల్ ఫోటో)

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** కేంద్రం వెల్లడి గడిచిన 5 సంత్సరలలో అమెరికా, కెనడా, జర్మనీ, ఇతర చోట్ల చదువు కోసం, ఉపాధి కోసం వెళ్ళే భారతీయుల చనిపోయిన వారి సంఖ్య ఎంత, వారి పట్ల కేంద్ర ఎలాంటి చర్యలు తీసుకుంటుంది అని గుంటూరు పార్లమెంట్ సభ్యులు గల్లా జయదేవ్ అడిగిన ప్రశ్నకు సమా ధానంగా లిఖతపూర్వకంగా కేంద్రం సమాధానం ఇచ్చింది విదేశాల్లో చదువుతున్న 403 మంది భారతీయ విద్యార్థులు మరణించారు. సహజ కారణాలు, ప్రమాదాలు, వైద్య పరిస్థితులు ఉన్నాయని ప్రభుత్వ 2

## గుంటూరు పార్లమెంటు వైసీపీ అభ్యర్థిగా ఉమ్మారెడ్డి వెంకటరమణ

వివరాలు 2లో...

## 6 నుంచి భారత్ రంగస్థల మహోత్సవ్



- 11వ తేదీ వరకు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నాటకాల ప్రదర్శన
- నాటకరంగ ప్రేక్షకులు, కళాకారులు సద్వినియోగం చేసుకోవాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ : ఈ నెల 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు విజయవాడలో 23వ భారత్ రంగస్థల మహోత్సవ్–ఇంటర్నేషనల్ థియేటర్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా–2024 కింద నాటకాల ప్రదర్శన జరగనుందని.. మిగతా 2లో...



### కృష్ణాజిల్లాలో ఇంటర్ పరీక్షలకు

## పకడ్బందీ ఏర్పాట్లు

- జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ
- 77 పరీక్షా కేంద్రాల్లో ప్రాక్టికల్ ఎగ్జామ్స్
- 59 కేంద్రాల్లో థియరీ పరీక్షలు
- జిల్లాలో 3 ఫ్లైయింగ్ స్క్వాడ్‌లతో ఆకస్మిక తనిఖీలు
- పెనమలూరులోనే 23 పరీక్షా కేంద్రాలు
- ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ప్రతి విద్యార్థికీ తప్పనిసరిగా హాల్‌టికెట్ మంజూరు చేయాలి

● వివరాలు 2లో



(మొదటిపేజీ తరువాయి)



## 6 నుంచి భారత్ రంగస్థల మహోత్సవ్

రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావు.. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లికార్జునరావు, జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, విజయవాడ ఆర్డీవో బీహెచ్ భవానీ శంకర్, డీఆర్వో వి.శ్రీనివాసరావు, డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి తదితరులతో కలిసి భారత్ రంగస్థల మహోత్సవ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ రంగస్థల కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా (ఎన్ఎస్‌డీ) దేశ విదేశాల నుంచి 100 నాటకాలను ఎంపికచేసి దేశ వ్యాప్తంగా వివిధ నగరాల్లో ఫిబ్రవరి 1 నుంచి 21 వరకు ప్రదర్శనలు ఏర్పాటు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 6 నుంచి 11 వరకు విజయవాడ, తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో నాటక ప్రదర్శనలు ఉంటాయని వివరించారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి నాటక ప్రదర్శన ఉంటుందని.. ఈ అవకాశాన్ని నాటకరంగ ప్రేక్షకులు, కళాకారులు వినియోగించుకోవాలని కలెక్టర్ డిల్లీరావు కోరారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఆర్.మల్లికార్జునరావు మాట్లాడుతూ ఫిబ్రవరి 6వ తేదీన మై రి మె కా సె కహు, 7న గధాయుద్ధ, 8న ఎండ్ గేమ్, 9న ఖోనా, 10న కహాన్ కబీర్, 11వ తేదీన అయోధ్య కాండ నాటకాల ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

## 403 మంది భారతీయ విద్యార్థులు మృతి

డేటా వెల్లడించింది. విదేశాలలో ఉన్న భారతీయ విద్యార్థుల భద్రత, భద్రత భారతదేశానికి అత్యంత ప్రాధాన్యతలలో ఒకటి. "మిషన్ గంగా/అజయ్ వంటి వే ఉదాహరణ భారతీయ విద్యార్థులు, విద్యార్థి సంఘాలతో రెగ్యులర్ ఇంటరాక్షన్ కోసం అధికారులు పర్యవేక్షణ ఉంటుంది ఇంకా, కష్టాల్లో ఉన్న భారతీయ విద్యార్థులకు అవసరమైనప్పుడు అత్యవసర వైద్య సంరక్షణ, బోర్డింగ్/లాడ్జింగ్‌తో సహా అన్ని కాన్సులర్ సహాయం అందించబడుతుంది" అని ఇప్పటివరకు వివిధ దేశాలలో 2396 మంది విద్యార్థులను స్వదేశానికి తిరిగి తీసుకుచము అని కేంద్ర విదేశాంగ శాఖ సమాధానం ఇచ్చింది.

### గుంటూరు పార్లమెంటు వైసీపీ అభ్యర్థిగా ఉమారెడ్డి వెంకటరమణ ఖరారు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు పార్లమెంటు వైసీపీ అభ్యర్థిగా ఉమారెడ్డి వెంకటరమణ ఎంపిక చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శుక్రవారం రాత్రి నిర్ణయం తీసుకున్నారు. ఈసారి వైసీపీ గుంటూరు పార్లమెంటు కు అభ్యర్థిని ప్రకటించే విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించింది. ఉమారెడ్డి వెంకటరమణ సీనియర్ వైసీపీ నేత, ఎమ్మెల్సీ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు తనయుడు. వెంకటరమణకు టికెట్ ఇప్పించుకోవడంలో ఉమా రెడ్డి వెంకటేశ్వర్లు సఫలీకృతులయ్యారు. పొన్నూరు ఎమ్మెల్యేగా కొనసాగుతున్న కిలారు వెంకట రోశయ్య ఉమారెడ్డి వెంకటేశ్వర్లు కి స్వయానా అల్లుడే. అయితే పొన్నూరు స్థానం నుంచి మళ్లీ తనకే అవకాశం ఉంటుందని ప్రస్తుత ఎమ్మెల్యే కిలారు వెంకట రోశయ్య ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా గుంటూరు పార్లమెంటు పరిధిలో తెనాలి, పొన్నూరు అసెంబ్లీ స్థానాలకు అధికారకంగా అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. తాజా సమాచారం ప్రకారం తెనాలి, పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి అన్నా బత్తుల శివకుమార్, కిలారి వెంకట రోశయ్యలు తిరిగి పోటీ చేసే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటివరకు వైసీపీ ఆర్ జాబితాలను ప్రకటించింది.

# జన్మభూమి కమిటీలతో ప్రజలను వేధించారు

(మొదటిపేజీ తరువాయి)

పేలుళ్లు, డీజే మోతలతో బ్రాండీపేట ప్రాంతమంతా దద్దరిల్లింది. పార్టీశ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి మద్దతు తెలిపారు. పర్యటన ఆసాంతం ప్రజల నుంచి గొప్ప స్పందన లభించింది. మంత్రిని గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో చంద్రబాబునాయుడు జన్మభూమి కమిటీలను నియమించి ప్రజలను వేధించారని తెలిపారు. సంక్షేమ పథకాలు కేవలం ఆ పార్టీ కార్యకర్తలకు మాత్రమే దక్కేలా చేసి ప్రభుత్వ స్ఫూర్తికి తూట్లు పొడిచారని మండిపడ్డారు. నిరంతరం ప్రజల శ్రేయస్సును మాత్రమే కోరుకునే గొప్ప సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని కొనియాడారు. గొప్ప గొప్ప పథకాలు ప్రవేశపెట్టి చరిత్ర సృష్టించామని పేర్కొన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారత, సామాజిక న్యాయం, పరిపాలన ఇలా అనేక రంగాల్లో గణనీయ మార్పులు తీసుకువచ్చిన గొప్ప సీఎం వైఎస్ జగన్ అని ప్రశంసించారు.

#### తేడాను గమనించండి

మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వానికి తమ ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాను ప్రజలు గుర్తించి, ఆలోచించాలని కోరారు. మూడు నెలలకోసారి తల్లుల ఖాతాలో ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును తమ ప్రభుత్వం జమ చేస్తూ వస్తోందన్నారు. నాలుగున్నరేళ్లలో విద్యా దీవెన పథకం కింద 27.61 లక్షల మంది పిల్లలకు రూ.11,900 కోట్లు పూర్తి స్థాయిలో ఫీజు జమ చేశామన్నారు. వసతి దీవెన కింద ఇప్పటి వరకు రూ.4,275 కోట్లు ఇచ్చామని తెలిపారు. నాడు-నేడు కింద బడులు బాగుపడిన తీరు గమనించాలని కోరారు. మూడో తరగతి నుంచే సబ్జెక్ట్ టీచర్లతో బోధన చేయిస్తున్నామన్నారు. విదేశీ విద్యా దీవెన కింద కోటీ 20 లక్షలు ఇస్తున్నామని తెలిపారు. నాలుగున్నరేళ్ల కాలంలో విద్యారంగానికి రూ.73 వేల కోట్లు ఖర్చు పెట్టామన్నారు. అమ్మ ఒడి, పొదుపు సంఘాలకు చేయూత, 31 లక్షల ఇంటి స్థలాలు, 22 లక్షల ఇళ్లు, డీబీటీ కింద రూ.2.45 లక్షల కోట్లు జమ, 50 ఇళ్లకు వాలంటరీ వ్యవస్థ, ప్రతి గ్రామంలో సచివాలయ వ్యవస్థ, అసైన్డ్ భూములకు శాశ్వత హక్కులు, రైతు భరోసా, మూడు రెట్ల పింఛన్, శాశ్వత బీసీ కమిషన్, 17 మెడికల్ కాలేజీలు, పది ఫిషింగ్ హార్బర్‌లు వంటి అనేక కార్యక్రమాలు తమ ప్రభుత్వంలో అమలు చేశామని వివరించారు. ఇంతకంటే మంచి పథకాలు చంద్రబాబు ప్రవేశపెట్టారా అని ప్రశ్నించారు. చంద్రబాబు 14 ఏళ్లపాటు మూడుసార్లు సీఎంగా చేశారని, ఏనాడైనా గుర్తు పెట్టుకోదగిన మంచి చేశాడా? అని ప్రశ్నించారు. చంద్రబాబుకి ఒంటరిగా పోటీచేసే సత్తాలేదని దుయ్యబట్టా న్నారు. గుంటూరు వెస్ట్ నియోజకవర్గంలో గెలిచేది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు. అద్భుతమైన ప్రభుత్వాన్ని గెలిపించుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని వివరించారు.

#### మంచి చేసిన ప్రభుత్వానికే ప్రజల ఆశీస్సులు

ఎమ్మెల్సీ అప్పిరెడ్డి మాట్లాడుతూ మంచి చేసిన ప్రభుత్వానికి ప్రజల మద్దతు, ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమం కోసం 5 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని గుర్తుచేశారు. ప్రజలంతలా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి మద్దతుగా ఉండి, మరోసారి గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ల ఇన్‌చార్జిలు, క్లస్టర్ల ఇన్‌చార్జిలు, మండల ఇన్‌చార్జిలు, పలు అనుబంధ విభాగాల నాయకులు, సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటరు క్లెయిమ్లను పారదర్శకంగా పరిష్కరించాలి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జిల్లాలో ఓటరు క్లెయిమ్ లను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల పాటిస్తూ సక్రమంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా ఎన్నికల నిర్వహణ సన్నద్ధత, ఓటర్ల జాబితా సవీకరణ అంశాలపై జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా ఓటరు ధరఖాస్తుల పరిష్కారం, పోలింగ్ బూత్‌లలో మౌలిక సౌకర్యాల కల్పన, ఉద్యోగుల వివరాలు, ఎన్నికలకు సంబంధించిన ఇతర అంశాలపై జిల్లాల వారీగా సమీక్ష నిర్వహించి, సూచనలు అందించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగరపాలకసంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖరరావు, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఈఆర్వోలు, జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఓటరు క్లెయిమ్‌లను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలన్నారు. చేర్పులు, తొలగింపుల క్లెయిమ్స్‌ను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత ధృవ పత్రాలను జత చేసి రిమార్కులను బూత్ లెవల్ అధికారులు అందించేలా ఈఆర్వోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. చేర్పులకు సంబంధించిన ప్రతి క్లెయిమును ఈఆర్వోలు స్వయంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఓటరు జాబితాలో తొలగింపులకు సంబంధించిన క్లెయిమ్ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి మాత్రమే పరిష్కరించటం జరుగుతుందని, అందువలన బీఎల్వో, ఏఈఆర్వో, ఈఆర్వో రిమార్కులతో సంబంధిత ధృవపత్రాలు జత చేసి కలెక్టరేట్ లోని ఎన్నికల విభాగంలో అందించాలన్నారు. పోలింగ్ బూత్‌లలో మౌలిక సౌకర్యాల పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎస్ఎస్ఆర్ 2024 ఓటర్ల తుది జాబితాలో ఉన్న ఓటరుల ఫోటో, చిరునామా ఇతర వివరాల సవరణలు, డూప్లికేట్, మరణించిన వారి ఓట్లు తొలగింపు ప్రక్రియ పదిహేను రోజుల్లో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లజాబితాపై పత్రికల్లో వచ్చే వ్యతిరేకవార్తలపై, రాజకీయపార్టీల ప్రతినిధులు అభ్యంతరాలను ఎప్పటికప్పుడు విచారించి, తీసుకున్న చర్యల నివేదికను ఈఆర్వోలు అందించాలన్నారు. ఓటర్ల జాబితా పై ఎన్నికల నిర్వహణ ప్రణాళిక ముసాయిదాను ఈఆర్వోలు ఆదివారం నాటికి అందించాలన్నారు. జిల్లాలో సునిశితమైన, సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్లను ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఈఆర్వోలు, సెక్టోరల్ అధికారులు సమన్వయంతో వెంటనే గుర్తించాలన్నారు. సార్వత్రిక ఎన్నికలు త్వరలోనే జరగనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై నిర్లక్ష్యానికి ఆస్కారం లేకుండా అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎ.రవీంద్ర రావు, లక్ష్మీ కుమారి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి, ఆర్డీఓ పి.శ్రీకర్, డీఆర్డీఏ పీడీ వై.హరిహరనాథ్, వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, సీపీఓ శేషశ్రీ, విభిన్నప్రతిభావంతుల ఏడీ సువార్త, డీఈఓ శైలజ, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ శిరీషా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కృష్ణాజిల్లాలో ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని జె సి ఛాంబర్ లో వివిధ శాఖల అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎథిక్స్ అండ్ హ్యూమాన్ వాల్యూస్ ఫిబ్రవరి 2వ తేదీ అలాగే శనివారం ఫిబ్రవరి 3వ తేదీన ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషనల్ పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి వరకు జరుగుతాయన్నారు. ఫిబ్రవరి 22వ తేదీన (గురువారం) సమగ్ర శిక్ష ఒకేషనల్ ట్రేడ్ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనుందన్నారు. ఈనెల 5 నుంచి 20 వరకూ ఎంపిక చేసిన కేంద్రాల్లో ఒకేషనల్ కోర్సులకు సంబంధించి పరీక్షలు జరుగుతాయన్నారు. అలాగే ప్రాక్టికల్స్, ఈ నెల 11 నుంచి 20 వరకూ జనరల్ విద్యార్థులకు 77 పరీక్షా కేంద్రాల్లో ప్రాక్టికల్స్ ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో జరుగుతాయన్నారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. 59 కేంద్రాల్లో థియరీ పరీక్షలు జిల్లావ్యాప్తంగా 59 కేంద్రాల్లో ఇంటర్ థియరీ పరీక్షలు మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయన్నారు. పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. నిమ్మకూరు గ్రామంలో ఏపీఆర్‌జెసి కళాశాల మాత్రమే సెల్ఫ్ సెంటర్ గా కొనసాగుతుందని, నందివాడ మండలం రుద్రపాక గ్రామంలో జూనియర్ కళాశాల గుడివాడ టౌన్ కు 24 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఏఎన్ఎం విధిగా ఉండేవిధంగా ఏర్పాటుచేసి తక్షణ మందులు,మెడికల్ కిట్ తో అప్రమత్తంగా ఉండి ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వైద్య శిబిరం నిర్వహించాలన్నారు. వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఒకొక్క పరీక్షా కేంద్రంకు చీఫ్ సూపరిండెంట్ కేటాయించినట్లు, ప్రతి సెంటర్లో సి సి కెమారాల నిఘా ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాలలో లైవ్ స్ట్రీమింగ్ ఏర్పాటు చేసి మాస్ కాపీయింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. ఇంటర్మెడియేట్ పరీక్షల నేపథ్యంలో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ప్రతి విద్యార్థికీ తప్పనిసరిగా హాల్‌టికెట్ మంజూరు చేయాలన్నారు. ప్రాక్టికల్ పరీక్షల కోసం ప్రత్యేక రుసుం వసూలు చేయరాదన్నారు. ఎవరైనా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని జె సి గీతాంజలి శర్మ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారిణి పెద్ది రోజా, జిల్లా రవాణా అధికారిణి ఆకురాతి వాణిశ్రీ, డిఈసి1 మొవ్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ శాస్త్రి, డిఈసి2 కానుమోలు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి. రవి కిరణ్, డి ఈ సి 3 పామర్రు జూనియర్ కళాశాల బీ వీ రమణ, డి ఈ సి 4 మొవ్వ జూనియర్ కళాశాల ఒకేషనల్ లెక్చరర్ ఆనంద్, డీవైఈవో సుబ్బారావు, విద్యుత్, పోలీస్, తపాల శాఖ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్పందనలో దివ్యాంగులకు చేస్తున్న సేవలు అత్యద్భుతం

## బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ దినేష్



**గన్నవరం, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ :** స్పందన మానసిక వికాస కేంద్రం లో దివ్యాంగ బాలలకు చేస్తున్న సేవలు అత్యద్భుతమని బ్యాంక్ ఆఫ్ బరోడా జాయింట్ మేనేజర్ జె.దినేష్ అన్నారు. గన్నవరం మండలం దావాజిగూడెంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రానికి శుక్రవారం గన్నవరం శాఖ బ్యాంక్ ఆఫ్ బరోడా వారు నాలుగు ఫ్యాన్లు అందించారు. ఈ సందర్భంగా బ్యాంక్ ఆఫ్ బరోడా జాయింట్ మేనేజర్ జె.దినేష్ మాట్లాడుతూ సి.యస్.ఆర్ లో భాగంగా స్పందన మానసిక వికాస కేంద్రానికి పదివేల రూపాయల విలువ చేసే నాలుగు ఫ్యాన్లు ఇవ్వడం జరిగిందని, ప్రతి సంవత్సరం సేవాకార్యక్రమాలు చెయ్యడం జరుగుతుందని ఆయన తెలిపారు. సామాజిక బాధ్యతో సామాకాభివృద్ధికి కృషి చేస్తున్న సంస్థలకు తోడ్పాటు అందించి కాపాడుకోవడవసరం ఎంతైనా ఉందిని, గన్నవరం ప్రాంతంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు చేస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీని మాటలు చాలవని ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ సంకాబత్తుల వెంకట్‌ను, సెక్రటరీ రజిత వెంకట్ ను దినేష్ అభినందించారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ బ్యాంక్ ఆఫ్ బరోడా సి.యస్.ఆర్ లో భాగంగా ఫ్యాన్లు అందించడం జరిగిందని సమాజానికి మరిన్ని సేవాకార్యక్రమాలు చెయ్యాలని, ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ దినేష్ కి వెంకట్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ సత్కరించడం జరిగింది. అనంతరం స్పందన బాలలకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారు స్నాక్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది జి.వి. శ్రీనివాసరావు, మధుప్రసాద్, శంకర్, స్పందన సిబ్బంది పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణ సంక్షేమ క్యాలెండర్ ఆవిష్కరణ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు నాయి బ్రాహ్మణ సంక్షేమ తెలుగు కాలమానం 2024 ను ఆవిష్కరించారు. శుక్రవారం శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు తన కార్యాలయంలో రైతు విభాగ జోనల్ ఇన్‌చార్జ్ కడవకొల్లు నరసింహారావు, యువనాయకుడు సింహాద్రి వికాస్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, నాయి బ్రహ్మణ మండల అధ్యక్షులు అవనిగడ్డ బ్రహ్మయ్యతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి నాయి బ్రహ్మణ సంఘ అధ్యక్షులు రిమ్మనపూడి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ముక్కొల్లు హనుమంతురావు, నారేపలెం శ్రీనివాసరావు, మోపిదేవి బాలభాస్కర్‌రావు, అవనిగడ్డ రంఘనాథ్, శ్రీనివాసరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రెండు సీసీ రహదారులకు పనులు ప్రారంభం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమం నిధులతో మూడు రహదారులు అభివృద్ధి చేస్తున్నట్లు గ్రామ పార్టీ కన్వినర్ దాసినేని భాగ్యరాజు చెప్పారు. మండల పరిధిలోని అశ్వరరావుపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామానికి 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు కాగా, శుక్రవారం తక్కెళ్ళ నాగరాజు ఇంటి నుండి తక్కెళ్ళ పోతురాజు ఇంటి వరకు 110 మీటర్లు, నల్లపాటి వెంకటేశ్వరరావు ఇంటి వద్ద నుండి పిండికొట్టు మధు ఇంటి వరకు 115 మీటర్లు గల రెండు రహదారులకు 11 లక్షల రూపాయల నిధులు మంజూరు కాగా ఆ పనులను ప్రారంభిస్తున్న చెప్పారు. నల్లపాటి వెంకటేశ్వరరావు ఇంటి వద్ద నుండి గల రహదారికి 35 సంవత్సరాలుగా ఎన్ని ప్రభుత్వాలు మారినా అభివృద్ధి మాత్రం జరగలేదని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు సహకారంతో నేటికి రహదారికి నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె నాగరాజు, రేపల్లె వెంకట కృష్ణారావు, రేపల్లె వెంకట నారాయణ, దాసినేని శేషారావు, కొండవీటి నాగరాజు, యక్కటి నాగేశ్వరరావు, యక్కటి నాగరాజు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టెన్ని కోయిట్ పోటీలకు ఎంపికైన నందివాడ హై స్కూల్ విద్యార్థులు



**నందివాడ, మేజర్ న్యూస్:** ఈ నెల 4 వ తేదీ నుంచి ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం జిల్లా పరిషత్ హై స్కూల్లో జరిగే రాష్ట్ర స్థాయి టెన్ని కొయిట్ పోటీలకు జిల్లా పరిషత్ హై స్కూల్ నందివాడ 10వ తరగతి విద్యార్థులు, గంటా లాస్య, నేతూరి జ్వాల ముకి వైష్ణవి, కైలా ఎస్తేర్ రాణి, జూనియర్ విభాగంలో బి. స్వామి, డీ. ఆనంద్ ఎంపికయ్యారు.

## 'సిద్ధం' బహిరంగ సభకు తరలిరండి



**నందిగామ, మేజర్ న్యూస్ :** సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఏలూరు లో నేడు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "సిద్ధం" సభలో నందిగామ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు భాగస్వామ్యం కావాలి అని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఉమ్మడి గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణాజిల్లా నుండి సుమారు 5 లక్షల మంది సిద్ధం సభకు హాజరవుతున్నట్లు.. నందిగామ నియోజకవర్గం నుండి 10 వేల మంది సిద్ధం సభకు తరలి వెళ్తున్నట్లు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు ముందే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ప్రతిపక్షాలకు చాటి చెప్పేలా.. కుయుక్తులు పన్నుతున్న వారిని మట్టి కరిపించేందుకు పార్టీ శ్రేణులకు "సిద్ధం" అవ్వాలని పిలుపునిచ్చారు.

## మల్లాది శ్రీధర్ మృతదేహానికి సౌమ్య నివాళులు



**నందిగామ, మేజర్ న్యూస్:** పట్టణం లోని పదవ వార్డులో శుక్రవారం స్థానిక తెదేపా నేతలతో కలిసి మల్లాది శ్రీధర్ పార్థివదేహాన్ని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## శీవారిని దర్శించుకున్న కొడాలి నాని దంపతులు



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని దంపతులు తిరుమలలో కలియుగ ప్రత్యక్షదైవం వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. సుప్రభాత సేవా సమయంలో నాని, అనుపమ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి దర్శన కార్యక్రమాల అనంతరం బయటికి వచ్చిన ఎమ్మెల్యే తో సెల్ఫీలు దిగేందుకు భక్తులు పోటీపడ్డారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. శ్రీవారి నిండు దీవెనలు జగన్ పైన, వైసీపీ పైన ఉండాలని, వచ్చే ఎన్నికల్లో 175కు 175సీట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విశాఖపట్నం నుంచి కౌలాలంపూర్‌కు ఎయిర్ ఏషియా విమాన సర్వీసులు




**విజయవాడ, మేజర్ న్యూస్ :** విమానయాన రంగంలో ఎయిర్ ఏషియా అప్రతిహతంగా దూసుకుపోతోంది. వినియోగదారులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న ఎయిర్ ఏషియా, ఎప్పటికప్పుడు తన విస్తారమైన నెట్‌వర్క్‌ను భారతదేశం నుండి మలేషియాకు వ్యాపింప చేస్తూనే ఉంది. అందులో భాగంగా తాజాగా, విశాఖపట్నం నుంచి కౌలాలంపూర్‌కు తిరిగి విమానాలను ప్రారంభించినట్లు ప్రకటించింది. కౌలాలంపూర్ నుంచి విశాఖపట్నానికి డైరెక్ట్ ఫ్లైట్ సేవలు అందిస్తున్న ఏకైక విమానయాన సంస్థ ఎయిర్ ఏషియా కావడం విశేషం.

## 10 నిమిషాల్లో గెలాక్సీ ఎస్ 24 సిరీస్ ఫోన్ డెలివరీ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ కంపెనీ అయిన శాంసంగ్, ఇటీవల విడుదల చేసిన గెలాక్సీ ఎస్24 సిరీస్‌ని అందించడానికి క్విక్ కామర్స్ ప్లాట్‌ఫారమ్ బ్లింకిట్‌తో భాగస్వామ్యం చేసుకున్నట్టు ప్రకటించింది. ఢిల్లీ-ఎన్సీఆర్, బెంగళూరు, ముంబైలోని కస్టమర్‌లు గెలాక్సీ ఎస్24 అల్ట్రా, గెలాక్సీ ఎస్24 ప్లస్, గెలాక్సీ ఎస్24 స్మార్ట్‌ఫోన్‌లను బ్లింకిట్‌లో ఆర్డర్ చేసి, 10 నిమిషాలలోపు ఫోన్ డెలివరీ పొందవచ్చు.

## సీనియర్ హోమియో వైద్యులు పద్మ నాభం మృతి



**గుడివాడ, మేజర్ న్యూస్ :** సీనియర్ హోమియో వైద్యులు డాక్టర్ పద్మనాభం(85) మృతి చెందారు. హోమియో వైద్య రంగంలో 64ఏళ్ల పాటు ఆయన విశేష సేవలందించి దేశంలోనే ఒక మంచి గుర్తింపును పొందారు. వైద్య రంగంలో ఆయన సేవలు, సూచనలకు విశిష్ట అవార్డులతో ప్రభుత్వం ఆయన్ని సత్కరించింది. భారత మాజీ రాష్ట్రపతి వి.వి.గిరి హయాంలో ఏర్పాటు చేసిన వైద్యుల ప్యానెల్లో హోమియో రంగం నుంచి అడ్వైజర్ గా డాక్టర్ పద్మనాభం సేవలు అందజేశారు.

## అభివృద్దే మన ప్రభుత్వ లక్ష్యం



**వత్సవాయి ఫిబ్రవరి 1మేజర్ న్యూస్ :** మండలంలోని దేచుపాలెం గ్రామంలో రూ. మూడు కోట్లతో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, అంగన్ వాడీ కేంద్రం, రూ. కోటితో దేచుపాలెం – గంద్రాయి రోడ్డు తదితర అభివృద్ధి ప్రారంభ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ అభివృద్ధి మన ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనలో పల్లెలు వెలిగిపోతున్నాయని అన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయం ఉండటం వల్ల పరిపాలన ప్రజలకు చేరువవుతుందని తెలిపారు. అలాగే రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులు విత్తనం నుంచి విక్రయం వరకు సకల సౌకర్యాలు పొందుతున్నారని చెప్పారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని ప్రధాన రహదారులకు నిధులు కేటాయించి కొత్తవి వేస్తున్నామని, అందులో భాగంగానే రూ. కోటి వ్యయంతో దేచుపాలెం – గంద్రాయి రోడ్డును నిర్మించినట్లు ఉదయభాను తెలిపారు. గతంలో పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీలు చెప్పిన వారికే ఇచ్చేవారని కానీ ఇప్పుడు పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైయస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్పటల్‌కి వెళ్లి పింఛన్ అందజేత



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** అరిసేపల్లి సచివాలయం పరిధిలోని చిట్టిపాలెం గ్రామానికి చెందిన వీర్లంక కుటుంబరావు అనారోగ్యం కారణంగా మచిలీపట్నం ప్రభుత్వ హాస్పటల్‌లో వైద్యం తీసుకుంటున్న దశలో వాళ్ళకి సంబంధించిన వాలంటీర్ మల్లెల విమల గ్రామ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ చండిక అజయ్ కుమార్ సూచన మేరకు హాస్పటల్ కి వెళ్లి పింఛన్ అందించారు. లబ్బిదారుడు వారి కుటుంబ సభ్యులు చాలా సంతోషంతో కష్టకాలంలో వున్న నిరుపేదలను జగన్ మోహన్ రెడ్డి ఆదుకుంటున్న విధానం పట్ల చాలా సంతోషం వ్యక్తపరిచారు.

## గ్రంథాలయానికి బీరువా బహుకరణ



విజయవాడ, మేజర్ న్యూస్ : గవర్నర్ పేటలో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంనకు మాజీ కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కీర్తి శేసులు కొడాలి జగన్ మోహన్ రావు జ్ఞాపకార్థం వారి కుమార్తె కోగంటి పద్మావతి బహూకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పరమల్లి జమలపూర్ణమ్మ, కార్యదర్శి ఎం.వి.డి.టి నగేష్ విచ్చేశారు. చైర్ పర్సన్ వారు మాట్లాడుతూ మాజీ చైర్మన్ గ్రంథాలయ సంస్థకు చేసిన సేవలు వెల కట్టలేనివి అని అన్నారు. వారి కుమార్తె గ్రంథాలయానికి బీరువా బహుకరించటం, ఇలాంటి దాతృత్వ సేవలు మరువలేనివి అని పద్మావతిని అభినందించారు. కార్యదర్శి వారు మాట్లాడుతూ కొడాలి జగన్ మోహన్ అప్పటి చైర్మన్‌గా సంస్థకు విశేష సేవలు అందించారన్నారు. ఈ సందర్భంగా రూ.7వేల విలువగల బీరువాను ఉచితంగా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్‌కి తాళాలు అందించి బహూకరించారు. కార్యదర్శి, గ్రంథాలయ సిబ్బంది పద్మావతిని అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, గ్రంథాలయ అధికారిణి, సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీఆర్‌వో



ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ : ఎన్‌టీఆర్ జిల్లా డీఆర్‌వోగా శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో వల్లభనేని శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు నూతన డీఆర్‌వోకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఏపీ ట్రాన్స్‌కో, అడిషనల్ సెక్రటరీగా పనిచేసిన శ్రీనివాసరావు బదిలీపై వచ్చారు. డీఆర్‌వో శ్రీనివాసరావు మాట్లాడుతూ కలెక్టర్ ఢిల్లీరావు నేతృత్వంలో అన్ని విధాల ఎన్‌టీఆర్ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషిచేయనున్నట్లు పేర్కొన్నారు.

## పెడన పోలీస్ స్టేషన్‌కు ఆఫీస్ టేబుల్ అందజేసిన ఆర్యవైశ్య సంఘం




మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : పెడన పట్టణ పోలీస్ స్టేషన్ కు పెడన ఆర్యవైశ్య సంఘం వారు ఏర్పాటు చేసిన రూ.40 వేలు విలువచేసే కలప (వుడ్) ఆఫీస్ టేబుల్‌ను పెడన పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర కుమార్ కు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా మాట్లాడుతూ ఈ పోలీస్ స్టేషన్ నిర్మాణంలో, ఇప్పుడు జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు ఆర్యవైశ్య సంఘం ద్వారా తగు సహాయ సహకారాలు అందించామని, పెడన పోలీస్ స్టేషన్ వారు నిర్వహించే సమావేశాలకు శ్రీ వాసవి ప్రార్థన మందిరం (కళ్యాణమండపం) ఇచ్చి సహకరిస్తున్నామన్నారు డా. కొల్లూరి. ఈ సందర్భంగా ఎస్సై రవిచంద్రకుమార్ మాట్లాడుతూ మా పోలీస్ స్టేషన్ అభివృద్ధి కొరకు అన్ని విధాల సహకరిస్తున్న పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా కార్యవర్గ సభ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరి సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కేటీ మురళీకృష్ణ, ఉత్సవ కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ గుప్తా, కార్యదర్శి జవాజి నాగు, సభ్యులు గోకవరపు శివ నాగరాజు, ఎందురి స్వామి, కృష్ణాజిల్లా వాసవి సేవాదళ్ వైస్ చైర్మన్ చిలకల బాలాజీ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడలో ఈనెల 3న ముస్లింల జోడో యాత్ర

గుడివాడ, మేజర్ న్యూస్: రాష్ట్ర ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముస్లిం జోడో బస్సు యాత్ర ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ, కోస్తా జిల్లాల మీదుగా ఈనెల 3న శనివారం గుడివాడ రానున్నట్టు ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సభ్యుడు సయ్యద్ మహమ్మద్ ఆలీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గుడివాడ ముబారక్ సెంటర్లో శనివారం 6గంటలకు ప్రత్యేక సభను ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ సభకు ప్రతీ ముస్లిం తప్పకుండా హాజరు కావాలని కోరారు.

# మునిసిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ల అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ




విజయవాడ, మేజర్ న్యూస్ : ప్రైవేటు ఫంక్షన్ హాలు, మంగళగిరి లో ఆంధ్ర ప్రదేశ్ మునిసిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ల అసోసియేషన్ డైరీ–2024 ఆర్.జె.విద్యుల్లత, డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డిపార్ట్మెంట్ వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు వెంకటేశ్వర రావు, అదనపు డైరెక్టర్ శ్రీనివాసులు, జాయింట్ డైరెక్టర్ రాంబాబు, సంఘ ఉపాధ్యక్షులు అబ్దుల్ సత్తారు, ఇతర సంఘ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ విద్యుల్లత మాట్లాడుతూ అందరు సిబ్బంది బాగా పని చెయ్యాలని, రాష్ట్రంలో చాలా పురపాలక సంఘాల పరిధిలో చాలా వరకు రోడ్ల విస్తరణ కార్యక్రమాలు జరిగాయని, సదరు రోడ్ల విస్తరణలో భూ సేకరణ, టి. డి. ఆర్ ల ద్వారా సమకూర్చి రోడ్ల విస్తరణ కార్యక్రమాలు చేపట్టుటకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది చురుకుగా పాల్గొంటున్నందువల్ల జయప్రదంగా చేపట్టుట జరిగినదని, పట్టణీకరణ చేపట్టుటకు తగు సంస్కరణలు చేపట్టుట జరిగినదని, సదరు సంస్కరణలు జాతీయ స్థాయిలో తగు గుర్తింపు వచ్చినదని తెలియచేశారు. సంఘ అధ్యక్షులు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలోగల ప్లానింగ్ ఉద్యోగులందరూ ప్రభుత్వానికి తగు సహాయ సహకారాలు అందచేద్దామని కోరియున్నారు. 2023 సంవత్సరంలో బిల్డింగ్ ఇన్స్పెక్టర్ నుండి జాయింట్ డైరెక్టర్ వరకు అందరికీ పదోన్నతులు కల్పించినందున M.A UD Special Chief Secretary వారికి, మునిసిపల్ మినిస్టర్‌కి, ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో గల వివిధ పురపాలక సంఘముల నుంచి సిబ్బంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రంగ ప్రసాద్, వెంకట్రావు, నాయుడు, వై. వి. రమణ, వసీమ్ బేగ్, కృష్ణ, కిషోర్ కుమార్, హరిదాసు మొదలగు వారు హాజరయ్యారు.

# బదిలీపై వెళ్తున్న మున్సిపల్ కమిషనర్‌కు ఎమ్మెల్సీ సత్కారం



నందిగామ, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్: పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు నిర్వహించి బదిలీపై కర్నూలు జిల్లా డోన్ మున్సిపల్ కమిషనర్‌గా వెళ్తున్న డాక్టర్ జయరాంని శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ శుక్రవారం కౌన్సిలర్లు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అధికారులు బదిలీపై వెళ్లడం సహజమేనని.. కానీ ఉత్తమ సేవలు అందించిన అధికారులను ప్రజలు ఎప్పటికి గుర్తుంచుకుంటారని తెలిపారు. నందిగామ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి డాక్టర్ జయరాం వృత్తి పట్ల నిబద్ధతతో పట్టణ అభివృద్ధికి దార్శనికతతో పని చేశారని కొనియాడారు. నిత్యం వార్డులో తిరుగుతూ అధికారిగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేటంలో.. అభివృద్ధి పనుల్లో కీలక పాత్ర పోషిస్తూ.. ఉత్తమంగా పనిచేసి వరుసగా 3 సార్లు ఉత్తమ కమిషనర్ గా అవార్డులు పొందిన డాక్టర్ జయరాం అత్యుత్తమ కమిషనర్ గా ప్రజల మన్ననలను పొందారని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షం ఎవరైనా విజయం జనసేన, టీడీపీలదే..



అవనిగడ్డ మేజర్ న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రత్యర్థి ఎవరైనా జనసేన టీడీపీ ఉమ్మడి అభ్యర్థిదే విజయం అని మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషబాబు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గురువారం టిటిడి కళ్యాణమండపంలో జరిగిన నాల్గోవ విడత ఆసరా చెక్‌ల పంపిణీ కార్యక్రమంలో ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్ బాబు ప్రతిపక్ష పార్టీలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. వైసిపి అందించే పలు సంక్షేమ పథకాలు అమలు ముసుగులో జరుగుతున్న ప్రజా సొమ్ము దుర్వినియోగంపై చర్చకు సిద్ధంగా ఉన్నామని, మీరు సిద్ధమా అని ఎం.ఎల్.ఎ కి గుడివాక సవాల్ విసిరారు. ఆరోగ్య శ్రీ పరిధి 5 లక్షల నుంచి 25 లక్షలకు పెంచామని అధికార పార్టీ నేతలు చెబుతున్నారని, ఏ కార్పోరేట్ ఆసుపత్రిలోనైనా ఒక్కరికైనా ఆరోగ్య శ్రీ పథకం క్రింద 25 లక్షల రూపాయల వైద్యం చేయించారా...? అన్నారు.ప్రభుత్వ బకాయిలు చెల్లించకపోవడంతో కార్పోరేట్ ఆసుపత్రులు ఆరోగ్య శ్రీ సేవలు నిలుపుదల చేయడం వాస్తవం కాదా అన్నారు. అనేక మార్లు గ్రామ సభల్లో కానీ పంచాయితీ కార్యాలయంలో కానీ అర్జీలు అందించిన చైతన్య స్కూల్ రోడ్డు వేసిన దాఖలాలు లేవని, చిన్నపాటి వర్షానికే రహదారి బురద కయ్యిగా మారి చిన్న చిన్న విద్యార్థులు పడరాని పాట్లు పడుతున్న ఈ ప్రభుత్వ అధికారులకు కానీ, ప్రజాప్రతినిధులకు కానీ చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాలేజీ ఫీజులు ఎంతైతే అంత మొత్తాన్ని రియంబర్స్‌మెంట్ ద్వారా జగనన్న ఇస్తున్నాడని చెప్పుకుంటున్న మీకు కాలేజీ యాజమాన్యం ఫీజులు కట్టలేదని మా సర్టిఫికేట్స్ ఇవ్వకుండా ఆలస్యం చేస్తున్నారని గడపగడపకి కార్యక్రమంలో ఓ విద్యార్థి తన గోడు చెప్పుకుంటే ఆ విద్యార్థిపై రౌడీయిజం చేసింది మీరు కాదా అన్నారు. మీ పాలనలో ఎరువులు అందక, పండించిన పంటను మిల్లర్లు కొనుగోలు చేయక, గోనుసంచులు అందక, రవాణా చార్జీలు ఇవ్వక రైతుల ఆక్రందనలు నీకు కనిపించడం లేదా అన్నారు. ఊటగుండంలో ఎకరానికి 40 బస్తాలు పంట పండిందని అసత్య ప్రచారం చేసుకుంటున్న మీకు మండలంలో మీ ప్రభుత్వం వచ్చిన తరువాత నాలుగు వేల ఎకరాలు స్వచ్ఛందంగా పంట విరామం ప్రకటించడం మీకు కనిపించడం లేదా అన్నారు. ఇంజన్‌ల అవసరం లేకుండా మారుమూల ప్రాంతాలకు కూడా సాగు నీరు అందిస్తున్నామని డబ్బాలు కొట్టుకుంటున్న మీకు పక్కనే ఉన్న అశ్వరావుపాలెం, అవనిగడ్డ గ్రామాల్లో ఇంజన్‌లు పెడితే తప్ప సాగు నీరు అందని పరిస్థితి నెలకొందని తెలియకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. నాపై అక్రమ కేసులు నమోదు చేయించడం, నన్ను నిబంధనలకు విరుద్ధంగా జైలుకు పంపించడం, ఎం.పి బాలశౌరి మనుషులను కొట్టించడం ఇవి అన్నీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, మీకు సరైన సమయంలో తగిన బుద్ధి చెప్పేందుకు నియోజకవర్గ ప్రజలు వేచిచూస్తున్నారన్నారు. వైసిపి నుండి సింహాద్రి చంద్రశేఖర్ పోటీ చేయడానికి సుముఖంగా లేనప్పటికి ఎవరు పోటీచేసినా అవనిగడ్డ నియోజకవర్గంలో జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థి విజయాన్ని ఆపడం ఎవరి వల్ల కాదని, నియోజకవర్గ ప్రజలు ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని శేషబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి బొప్పన బాబు, తుంగల నరేష్, కోసూరు అవినాష్, రోహిత్ నాయుడు, పప్పుశెట్టి శ్రీను లతో పాటు పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

# మూడు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ సీటు దేవాంగలకు అన్ని రాజకీయ పార్టీలు కేటాయించాలి




మంగళగిరి మేజర్ న్యూస్: రాబోయే ఎన్నికల్లో దేవాంగలకు మూడు అసెంబ్లీ సీట్లు, ఒక పార్ల మెంట్ సీటును అన్ని రాజకీయ పార్టీలు కేటా యించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవాంగ కర్ణ నాగరాజు, పుచ్చల రామకృష్ణ లు సంయుక్తంగా డిమాండ్ చేశారు. మంగళగిరి నగరంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్ నందు శు క్రవారం జరిగిన మీడియా సమావేశానికి ఆ సంఘం గుంటూరు జిల్లా నాయకులు బల్ల వెంకటరమణ అధ్యక్ష తవహించారు. అనంతరం రాష్ట్ర దేవాంగ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల్లో మా దేవాంగ ఓట్లు 10,000 వేల నుంచి 15,000 వరకు ఉన్నాయని మా ఓట్ల తో గెలుపు, ఓటములు నిర్వహించబడతాయన్నారు. రాష్ట్రవ్యా ప్తంగా మా దేవాంగులకు 20 లక్షల ఓట్లు పైనే ఉన్నాయని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు మమ్ములను ఓట్లు బ్యాంకు గానే చూస్తున్నారే తప్ప తగిన ప్రాధాన్యత ఇవ్వటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో మాకు ఏ పార్టీ అయితే మాకు సీట్లు కేటాయిస్తారో వారి వెంట నడిచి అభ్యర్థి గెలుపుకి కృషి చేస్తామని అన్నారు. గతంలో మాకు నాలుగు సీట్లు దేవాంగులకు ఉన్నాయి. ప్రధానంగా చీరాల నియోజకవర్గంలో మాకు 35 వేల నుండి 40 వేల వరకు ఓట్లు ఉన్నాయని మాకు తప్పనిసరిగా ప్రధాన రాజకీయ పార్టీలు కేటాయించాలన్నారు. అదేవిధంగా రాజమండ్రి రూరల్ , పుట్టపర్తి అసెంబ్లీ, హిందూపురం ఎంపీ సీట్లను కేటాయించాలని ఆ సంఘం డిమాండ్ చేసింది. గతంలో కేటాయించి ఈ నాలుగు స్థానాల్లో మా దేవాంగుల అభ్యర్థులకు సీట్లు ఇవ్వాలని కోరారు. వచ్చే ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో మాకు తగిన ప్రాధాన్యం కల్పించే ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు బీరకప్రసాద్, వేమన దుర్గారావు , కాలేపు సత్యనా రాయణ, కుర్మా రాహుల్, యేరాసు అరుణ బాబు అల్లక నమశ్శివాయ ఆనెం ఆనంద్, యర్ర నాగమల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో కేంద్ర పథకాలను ప్రజలకు తెలియజేయాలి - యడ్లపాటి




తుళ్లూరు మేజర్ న్యూస్ : క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంత ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు తద్వారా ప్రజలకు అందిన లబ్ధి తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల పాటి స్వరూపా రాణి పేర్కొన్నారు శుక్రవారం తుళ్లూరు మండల భారతీయ జనతా పార్టీ సమావేశమునకు ఆమె ముఖ్యఅతిథిగా విచ్చే శారు విచ్చేసిగావ్ చలో అభియాన్ (పల్లెకి పోదాం) అనే కార్యక్రమంయొక్క విధి విధానములను తెలియజేసారు ప్రతి ఒక్క కార్యకర్త ఒక గ్రామం లోని 24 గంటలు ఉండి ఆ గ్రామంలోని పార్టీ నాయకులు కార్యకర్తలను కలుసుకొని బూత్ కమిటీలను సమావేశపరిచి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టినటువంటి పథకములు గురించి వివరించాలన్నారు ఆ గ్రామంలోని ప్రజలందరికీ తెలియపరిచే విధముగా కార్యచరణ రూపొందించు కోవాలి అని చెప్పారు అదేవిధంగా బిజెపి సీనియర్ నాయకులు జన సంఘ కాలానికి చెందిన సీనియర్ కార్యకర్తలతో సమావేశాలు జరపాలి. అంతేకాకుండా వివిధ క్షేత్రాలకు సంబంధించిన కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలోని గల ధార్మిక స్థలాలను సందర్శించాలి కేంద్ర ప్రభుత్వ లబ్ధిదా రులను కలసి ఆ వీడియోలను సామాజిక మాధ్య మాల్లో అప్లోడ్ చేయాలి శుభ్రత,పర్యావరణ పరిరక్షణ గురించి అందరికీ తెలియజేయాలి అని మండల కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసినారు తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ కంతేటిబ్ర హ్మయ్య మాట్లాడుతూ ఇటీవల కొత్తగా పార్టీలో చేరిన వారిని కలిసి పార్టీ కార్యక్రమాలు గురించిచ ర్చించాలిఅని ఇతర పార్టీలకు సంబంధించిన ముఖ్య నేతలను కలుసుకొని వారితో చర్చించాల న్నారు మోడీ కల ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి మొదలగు విషయములను ప్రజలందరూ అర్థమ య్యే విధంగా కార్యక్రమం నిర్వహించాలని తెలియ పరిచినారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తొండెపు రామ శివ గుప్తా సరిపూడి సాంబశివరావు తుళ్లూరు మండల అధ్యక్షుడు నీరుకొండ లక్ష్మీనారాయణ కొమినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా వెరిఫికేషన్ పక్కాగా జరగాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఓటర్ల డ్రాఫ్ట్ రోల్ అనంతరం చేపట్టిన ఓటర్ల వెరిఫికేషన్, రోల్ ప్రిపరేషన్ లో నిర్లక్ష్యంగా ఉన్న బూత్ లెవల్ అధికారులు(బిఎల్ఓ), ఎన్నికల సూపర్వైజరి అధికారులపై చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో పశ్చిమ నియోజ కవర్గ బిఎల్ఓలు, సూపర్వైజరి అధికారులతో ఎన్నికల ఓటర్ల తుది జాబితాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో నిర్లిప్తత, నిర్లక్ష్యం సహించరా నిదని, ఓటర్ల డ్రాఫ్ట్ రోల్ ల్లో వచ్చిన తప్పులు తుది జాబితాలో కూడా వచ్చి ఉంటే సంబంధిత బిఎల్ఓలపై చర్యలు తీసుకోవాలని ఏఈఆర్ఓలను ఆదేశించా రు. 2 రోజుల్లో తుది జాబితాపై బిఎల్ఓల వారిగా సూపర్వైజరి అధికా రులు నివేదిక ఇవ్వాలని, సూపర్వైజరి అధికారుల పని పై ఏఈఆ ర్ఓలు నివేదిక ఇవ్వాలని ఆదేశం చారు. నివేదిక మేరకు ఎన్నికల నిబంధనావళి ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రధానంగా డూప్లికేట్, ఫోటోలు తప్పుగా ఉంటే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. ఒక్కో బిఎల్ఓకి షుమారు వెయ్యి ఓట్లు ఉండగా, డ్రాఫ్ట్ రోల్ వచ్చిన నాటి నుండి 6 నెలలు సమయం ఉన్నప్పటికీ తుది జాబితాలో తప్పులు వచ్చేలా నిర్లక్ష్యంగా వ్యవహరిం చారు అంటే వారిని ఉపేక్షించకూడదని ఏఈఆ ర్ఓలకు తెలిపారు. బిఎల్ఓలకు కేటాయించిన ఓటర్ల వివరాలు తుది జాబితాలో సక్రమంగా వచ్చే వరకు తనదే భాధ్యత అని, అనధికారికంగా సెల వులు తీసుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సంబంధిత బిఎల్ఓతో కలిసి సూపర్వైజరి అధికారులు పరిశీలించి, వృద్ధులకు, వికలాంగులకు వీలుగా ర్యాంప్ లు, టాయ్ లెట్స్ ఉండేలా మౌలిక వసతుల పై నివేదిక ఇవ్వాలన్నారు. సమావేశంలో పశ్చిమ నియోజ కవర్గ ఈఆర్ఓ, అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివజ్యోతి, ఏఆర్ఓ ఇందిరాదేవి, ఏఈఆర్ఓలు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, ప్రదీప్ కుమార్, సూపరిండెంట్లు ప్రసాద్, సాంబశివరావు, పద్మ, డిప్యూటీ తహసిల్దార్లు బి.భాస్కర్, మల్లేశ్వరరావు, సూపర్వైజరి అధికారులు, బిఎల్ఓలు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర ప్రపత్తి పై ప్రవచనం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై శుక్రవారం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి సుప్రభాతంపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. తొలుత ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త కె.వి. కోటేశ్వరరావు గారు శ్రీ వేంకటేశ్వర ప్రపత్తిపై ప్రవచనం చేస్తు ఈలోకంలో అన్నింటికి ఆధారమైనది లక్ష్మీదేవి అని అన్నారు. రెండు హస్తములందును కమలములను ధరించునది, పద్మాసనముపై ఉండునదని ఆ లక్ష్మీదేవియే అన్నారు. వాత్సల్యము మున్నగు గుణములచే ప్రకాశించునది లక్ష్మీదేవిగా ఆయన వర్ణించారు.

# ఫిరంగిపురం ఎంపీడీవోగా విమాదేవి బాధ్యతలు స్వీకరణ



తాడికొండ మేజర్ న్యూస్: ఫిరంగిపురం నూతన ఎంపీడీవో గా జె. విమాదేవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. కృష్ణా జిల్లా వుయ్యూరు మండలం నుంచి బదిలీపై ఫిరంగిపురం వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫిరంగిపురంలో జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తి అయ్యేలా చూస్తానని మండల సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా కృషి చేస్తానని అన్నారు. అన్ని వర్గాల నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు.

# అంతర్జాతీయ పత్రికలో ప్రజ్ఞాచారి కవిత్వం



తెనాలి,మేజర్ న్యూస్: ప్రపంచ దేశాలలో అగ్రరాజ్యముగా పేరు ఒదిన అమెరికా దేశం న్యూజెర్సీ పట్టణమందు ఆంధ్రప్రదేశ్ కు చెందిన తెలుగు వారిచే నడుప బడుతున్న తెలుగు జ్యోతి పత్రిక లో సంక్రాంతి పండుగను పురస్క రించుకుని తెలుగు జ్యోతి సంస్థ యాజమాన్యం నిర్వహించిన కవితల పోటీలలో తెనాలి మం డలం కొలకలూరు గ్రామానికి చెందిన సాహితీ రత్న నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారి తెలుగు సౌరభం అను శీర్షిక పేరున రాసిన పద్యాలు న్యూజెర్సీ నందలి తెలుగు జ్యోతి పత్రికలో ప్రచురణకు ఎంపిక కాబడ్డాయి. ఈ సందర్భంగా ప్రజ్ఞాచారి మాట్లాడుతూ సాహితీ ప్రక్రియలో వస్తువు శిల్పము సమాన స్థాయిలో ఉన్నప్పుడు ఆ కవిత్వం ఒక అమెరికాకే కాదు ఖండాలు కూడా దాటిపోయే శక్తి కలిగి వుంటుందని నా పద్యాలు అమెరికా న్యూజెర్సీ వారి తెలుగు జ్యోతి పత్రికలో ప్రచురణకు ఎంపిక కావటం చాలా ఆనందంగా ఉందన్నారు.

# ఆశీలు వసూలు పై నిర్లక్ష్యం తగదు



గుంటూరు, మేజర్ న్యూస్ : రెవెన్యూ ఆశీలు వసూళ్లలో నిర్లక్ష్యంపై రెవెన్యూ అధికా రులపై జిఎంసి కమిషనర్ కీర్తి చేకూరి ఆగ్రహం నగరపాలక సంస్థకు రావాల్సిన రెవెన్యూ ఆశీల వసూళ్ళలో నిర్లక్ష్యం కనబరిస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని, జిఎంసి ఆదాయానికి గండి కొడితే ఉపేక్షించబోమని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. నగరపాలక సంస్థకు చెందిన 2023-24కి సంబంధించి నిర్వహించిన టెండర్లలో గత ఏడాదికన్నా తక్కువ మొత్తం లో టెండర్ నమోదు అయినందున, జిఎంసి ఆదాయానికి నష్టం వాటిల్లకుండా ఉండే క్రమంలో డిపార్ట్మెంట్ వసూళ్లకు నిర్ణయించామని, ఆశీలు వసూళ్ళలో నిర్లక్ష్యం కనబరిచిన రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ అధికారులు, డిప్యూటీ కమిషనర్లకు శుక్రవారం నగర కమిషనర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలోని కొల్లిశారద మార్కెట్, పివికె నాయుడు మార్కెట్, కన్యాకాపరమేశ్వరి గుడి దగ్గర మార్కెట్, అరండల్ పేట గడ్డి మార్కెట్లు, పివికె నాయుడు మార్కెట్ సైకిల్ స్టాండ్, వెన్ లాక్ మార్కెట్ స్టాండ్లు, మరుగుదొడ్లకు సంబంధించి విజ్ఞాన మందిరం ఎదురు, నాజ్ సెంటర్, గాంధీ పార్క్ బండ్ల బజార్, తాలుకా ఆఫీస్ వద్ద, కృష్ణా పిక్చర్ ప్యాలెస్, బస్ స్టాండ్, కొల్లి శారదా మార్కెట్ ల వద్ద ఉన్న మరుగుదొడ్ల నుండి నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన ఆశీలు వసూళ్ల నిర్దేశిత లక్ష్యం మేరకు జరగలేదన్నారు. వసూళ్ల నిర్లక్ష్యం పై తొలుతగా మౌఖిక ఉత్తర్వులు, తదుపరి జరిగిన రెవెన్యూ విభాగ సమావేశం ద్వారా తమ దృష్టికి వచ్చిన వెంటనే ఆర్ఐ, ఆర్ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేసి, సంబంధింత డిప్యూటీ కమిషనర్లను రెవెన్యూ వసూళ్ళ పై ప్రత్యేక దృష్టి సారించి, వసూళ్ల లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించామన్నారు. షోకాజ్ నోటీసులు జారీ పొంది కూడా రెవెన్యూ వసూళ్ళలో ఆర్.ఐ.లు, ఆర్.ఓ.లు నిర్లక్ష్య వైఖరి కనబ రిచి, జిఎంసి ఆదాయానికి నష్టం కల్గించేలా వ్యవహరించినట్లు ఉండుటపై, శాఖాపరమైన చర్యలు ఎందుకు తీసుకోకూడదో అని ఆర్ఐలు కె.రాజేంద్ర ప్రసాద్, ఏ.శ్రీనివా సరావు, షేక్ సలాం, హయత్బా వలి, కరిముల్లా ఖాన్, ఆర్.ఓ.లు కె.సాంబశి వరావు, బాలాజీబాష, ఎం.రెహ్మాన్, డిప్యూటీ కమిషనర్లు, సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, డి.రవీంద్రలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని తెలిపారు.

## ఐజి ని కలిసిన జిల్లా ఎస్పీ



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా నూతన ఎస్పీ తుషార్ డూడి శుక్రవారం గుంటూరు రేంజ్ ఐ.జి పాల రాజును మర్యాదపూర్వకంగా కలసి, పుష్పగుచ్ఛం అందించారు. కడప జిల్లా అడ్మిన్ అడిషనల్ ఎస్పీగా పని చేస్తూ పదోన్నతి పొంది, ఇటీవల జరిగిన సాధారణ ఐపిఎస్ అధికారుల బదిలీల్లో బాగంగా గుంటూరు జిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఐజి పాల రాజు ఎస్పీకి సూచించారు.

## డివిసి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరము

పెదకాకాని మేజర్ న్యూస్ : ఈనెల 4న ఆదివారం ఉదయం 10.00 గం.ల నుండి మధ్యాహ్నం 1:00 వరకు డివిసి హాస్పిటల్ %ం% రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో తక్కెళ్ళపాడు గ్రామం శివాలయం దగ్గర ఉచిత వైద్య శిబిరము నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపారు . ఈ శిబిరం నందు జనరల్ మెడిసిన్ ఎముకలు, కీళ్ళు, నరముల వైద్య విభాగము, జనరల్ సర్జరీ,స్త్రీల మరియు ప్రసూతి వైద్య విభాగము వంటి వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని డాక్టర్లు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు . ఇస్తారని పెదకాకాని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## నగర డిప్యూటీ కమిషనర్.1గా వెంకటలక్ష్మి



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగర పాలక సంస్థకు డిప్యూటీ కమిషనర్-1 డి .వెంకటలక్ష్మి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా గుంటూరు నగర మేయర్ కావటి శివనాక మనోహర్ నాయుడుని సంపత్ నగర్ లోని వారి క్యాంపు కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆమెను మేయర్ అభినందించారు..

## జొన్నలగడ్డలో క్రాప్ బుకింగ్ డేటా వెరిఫికేషన్



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామ%శీ%లో మండల వ్యవసాయ అధికారి ఐ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో రబీ 2023-24 క్రాప్ బుకింగ్ డేటా సూపర్ చెక్ వెరిఫికేషన్ లో భాగంగా శుక్రవారం క్రాప్ బుకింగ్ డేటాను వెరిఫికేషన్ చేశారు. వివిధ పంటలలో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించినారు. రైతు భరోసా కేంద్రం వి.ఎ.ఎ.ను పంట నమోదు మరియు రైతుల ఇ కెవైసీలు త్వరగా పూర్తి చేయ్యాలని ఆదేశించినారు. ప్రతి రైతు తప్పనిసరిగా రైతు భరోసా కేంద్రం నందు పంట నమోదు చేసుకోవాలని రైతులకు తెలియపరిచినారు. ఈ కార్యక్రమములో వి.ఎ.ఎ ఆనంద బాబు, గ్రామ ఉప సర్పంచ్ నామా శ్రీనివాస రావు, ఉత్తమ రైతు వంగా నవీన్ రెడ్డి, మరియు రైతులు పాల్గొన్నారు.

# లిజగన్ ఇచ్చింది "మెగా డిఎస్సి కాదు దగా డిఎస్సి - రావిపాటి సాయి కృష్ణ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఎన్నికల వేళ 6100 డీఎస్సి పోస్టులంటూ అమలుకాని నోటిఫికేషన్ల పేరుతో ముఖ్యమంత్రి జగన్ మోసపూరిత వైఖరిని ఎండగడుతూ గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో జనసేన,టిఎన్ఎస్ ఎఫ్ లతో కలిసి గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వినూత్న పద్ధతిలో నిరసన వ్యక్తం చేశారు. కోళ్లను వేలాడదీసి విస్తర్లలో కూరలు లేకుండా ఎదురుగా వేలాడుతున్న కోడి కూరలను ఊహించుకొంటూ ఒట్టి అన్నం ఒకరికి ఒకరు పెట్టుకొని తింటూ జగన్ ఇస్తానన్న డిఎస్సి లు ఏమో అక్కడ ..! ఇచ్చిన డిఎస్సి ఇక్కడ విస్తరాకులో...! అంటూ నినాదాలతో నీరసన చేసారు. ఈ సందర్భంగా లిజిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రతి ఏటా మెగా డిఎస్సి నిర్వహిస్తామని రాష్ట్రంలో 23000 డిఎస్సి పోస్టులు ఖాళీలు ఉన్నాయని చెప్పి నాలుగున్నరేళ్లుగా ఒక్క టీచర్ పోస్టు భర్తీ చెయ్యకుండా ఎపి యువతను మోసం చేస్తూ తీరా ఎన్నికలకు రెండు నెలల ముందు 6100 పోస్టులు భర్తీ చేస్తామంటున్న మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని మెగా పేరుతో నిరుద్యోగులను దగా చేసారని అన్నారు. అప్పుడు 2300 పోస్టులు భర్తీ చేస్తామన్నారు కానీ 5 ఏళ్లలో ఆ ఖాళీల సంఖ్య 55 వేలకు చేరినప్పటికీ ఒక్కటి కూడా భర్తీ చెయ్యకుండా ఎన్నికల కోసం అమలుకాని 6100 డీఎస్సి పోస్టులతో మోసం చేస్తున్న విషయాన్ని ఎపి యువత గమనించాలన్నారు. జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిది ఆళ్ల హరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను ఇంతగా మోసం చేసిన ముఖ్యమంత్రి చరిత్రలో లేదని ... నాలుగేళ్ళ పది నెలలు నిద్రపోయి పదిరోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుండగా నిరుద్యోగులు ఇప్పుడు గుర్తుకొచ్చారా అని ప్రశ్నించారు. నిరుద్యోగుల కోపాగ్నిలో వైసీపీ ప్రభుత్వం భస్మమైపోతుందని దుయ్యబట్టారు...రానున్న ఎన్నికల్లో ఓటమిని స్వీకరించటానికి వైసీపీ నేతలు సంసిద్ధంగ ఉండాలన్నారు. టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నవ వంశీకృష్ణ మాట్లాడుతూ నేను అధికారం చేపట్టిన వెంటనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నటువంటి జగన్ మోహన్ రెడ్డి మాట తప్పి ఆరువేల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలకు ఇచ్చినటువంటి చరిత్ర ఎవరిదైనా ఉన్నదంటే జగన్మోహన్ రెడ్డి దే ఆరోజు 2018లో ఆరోజు గౌరవ పార్లమెంట్లో వైఎస్ఆర్సిపి పార్లమెంట్ సభ్యులు 50వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్పినటువంటి మాట వాస్తవం కాదా అని అడుగుతా ఉన్న.. ఇవాళ 6000 ఉద్యోగాలు ప్రకటించిన మాట వాస్తవం కాదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్టియూసి కార్యదర్శి మధుమంచి శ్రీనివాస్ రావు,తెలుగు విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాయపాటి అమృత రావు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు కుంచకర్ల ధర్మతేజ,జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధులు సింగు గోపి కృష్ణ,షేక్ షుకూర్, కార్యనిర్వాహక కార్యదర్సులు మన్నెం శ్రీనివాస్ రావు, పఠాన్ అథావుల్లా ఖాన్,కార్యదర్సులు ఈధర త్రినాద్,వేమా విజయ్ కాంత్,షేక్ హాసన్, గుంటూరు పశ్చిమ తెలుగు యువత ఉపాధ్యక్షులు గుంజి శ్రీనివాస్ రావు, పప్పుల రాంబాబు, కార్యనిర్వాహక కార్యదర్శి కోలా మల్లికార్జున రావు,గుంటూరు తూర్పు తెలుగుయు వత ప్రధాన కార్యదర్శి మస్తాన్ రావణ్, ఉపాధ్యక్షు లు ఉప్పుటూరి వెంకటేష్, కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీపతి రాంబాబు,జనసేన నాయకులు గద్దం రోశయ్య,సోమి ఉదయ కుమార్ ,టిడిపి నాయకులు కొల్లా నాగ సుబ్బారావు,షేక్ సుభాని,షేక్ ఓమైన్, కేశవ్, తెలుగుయువత నాయకులు చిక్కాల శివరామ కృష్ణ,శొంఠినేని అనిల్,గాలి ఉపేంద్ర, సింగు నాగమల్లేశ్వరావు,దండా అశోక్,సంపత్, టిఎన్ఎస్ఎఫ్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ నక్క హేమంత్, ప్రశాంత్ గౌడ్, సాయి ప్రతాప్, సిద్దు, భార్గవ్ సాయి, అశోక్, సాయి, మరియు తెలుగు యువత ఫిరోజ్ ఖాన్, షేక్ శుక్కుర్, తెల్లమేకల వెంకట్లతో పాటు పెద్దసంఖ్యలో తెలుగుయువత విద్యార్థి నేతలు పాల్గున్నారు.

# సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు ఫోన్లు అందించిన ఏ ఎస్ పి



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: వివిధ ప్రాంతాల్లో సెల్ ఫోన్లు పోగొట్టుకున్న 144 మంది బాధితులకు అడ్మిన్ ఏ ఎస్ పి, ఐటీ కోర్ నోడల్ అధికారిని సుప్రజ శుక్రవారం అందజేశారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ఎస్పీ కార్యాలయంలో అందించారు. వాటి విలువ సుమారు రూ. 43.20 లక్షలు ఉంటుందని ఏఎస్పీ తెలిపారు. సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులు ఫోన్ వివరాలను 8688831574 అనే నెంబర్ కు పంపించాలని సూచించారు. గుంటూరు జిల్లాలో ఇప్పటి వరకు సుమారు రూ.2.5 కోట్ల విలువైన వివిధ బ్రాండెడ్ కంపెనీల మొబైల్ ఫోన్లను రికవరీ చేసి ప్రజలకు అందజేయడం జరిగింది అని సుప్రజ తెలిపారు. కార్యక్రమంలో ఆర్ ఐ రాఘవయ్య, ఐ.టి కోర్ ఎయస్ఐ రాందాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది కరిముల్లా, రమేష్, మరియు ఐటి కోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఐక్యం విద్యార్థుల బస్సు యాత్ర



పొన్నూరు మేజర్ న్యూస్ : సమగ్ర నిర్మాణాత్మక అభివృద్ధి లక్ష్యాల ( %ాణ+%) అమలులో భాగంగాపొన్నూరు మండలం, గోళ్ళమూడిపాడు గ్రామంలోని నాట్కో స్కూల్ ఆఫ్ లెర్నింగ్ పాఠశాల విద్యార్థులు శుక్రవారం బ్రాహ్మణకోడూరు, పచ్చలతాడిపర్రు గ్రామాలలోని ఉన్నత పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా నాట్కో పాఠశాలలోని ఎస్ డి జి విద్యార్థులు ప్లాస్టిక్ వాడకం గురించి దాని వలన కలిగే అనర్థాల గురించి తెలియజేశారు. ప్లాస్టిక్ అనేది మనుషులకే కాక పశుపక్ష్యాదులకు, పర్యావరణానికి కూడా ఎంతో ప్రమాదకరంగా దాపురించిందని వివరించారు. ఈనాడు సమాజంలోని అనేక అనారోగ్యాలకు మూల కారణం ప్లాస్టిక్ అని తెలియజేశారు. ఈ ప్లాస్టిక్ అనేది అందరి సమస్య అని, అందరూ సమిష్టిగా తమ వంతు కృషి చేస్తే, ప్లాస్టిక్ వస్తు వులను నివారించవచ్చని, తద్వారా మానవాళిని కాపాడుకోవచ్చని కోరారు.ఈ కార్యక్రమంలో నాట్కో విద్యార్థులు సందర్శించిన పాఠశా లల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు చాలా ఆసక్తిగా పాల్గొన్నారు. వారి యొక్క అమూల్యమైన సలహాలను సూచనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాట్కో స్కూల్ ఆఫ్ లెర్నింగ్ పాఠశాల ఎస్ డి జి విద్యార్థులు సైన్స్ అధ్యాపకురాలు పాల్గొన్నారు.



## కాలువలు తవ్వారు రోడ్లు మరిచారు.. అవస్థలు పడుతున్న ప్రజలు

పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణం 5వ వార్డు ప్రజలు రోడ్డు పల్లంగా ఉండి వర్షాకాలం నీరు నిల్వ ఉంటుందని అధికారులకు విన్నవిస్తే రోడ్డు వదిలేసి బాగున్న సైడ్ కాలువలు తవ్వారని ఆరోపిస్తున్నారు. నెల రోజులు కావస్తున్న తవ్విన కాలువలు నిర్మించలేదని దీంతో కాలువల్లో చిన్నపిల్లలు పడి గాయాల పాలౌతున్నారని వార్డు ప్రజలుమండిపడుతున్నారు. అక్కడి ప్రజల పరిస్థితి ముందు గొయ్యి వెనక నుయ్యి లా తయారైంది. అధికారులు స్పందించి కాలువలు పూర్తి చేసి రోడ్డు వేయాలని కోరుతున్నారు.

# లిమేము సైతం సంసిద్ధం : - మొహమ్మద్ నసీర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజ వర్గం 53వ డివిజన్ శారద కాలనీ ప్రాంతంలో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధి కారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ పథకా లను వివరించిన గుంటూరు తూర్పు నియోజక వర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ శుక్రవారం వివరించారు ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయ కులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ 2019 ఎన్నికలగా ముందు అలింగాని హామీలతో మాయమాటలుతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఒక్క హామీను కూడా అమలు చేయకుండా రాష్ట్రంలో అభివృద్ధిని పూర్తిగా నాశనం చేసి ఈరోజు ప్రజల ముందుకు సిద్ధం అంటూ ఏ మొహం పెట్టుకొని వస్తాడని జగన్ కి రాష్ట్రంలో పూర్తిగా పజా ధారణ కోల్పోయి జీరో గా మారాడని అలాగే గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముస్తఫా కి కూడా ప్రజల్లో వ్యతిరేకత పూర్తిగా పెరిగిపోయి జీరో గా మారాడని రాష్ట్రంలో జరుగు తున్న అరాచకాలను, జగన్ రెడ్డి అవినీతిని, రాజధాని, అభివృద్ధిని, యువత జీవితాలను నాశనం చేసిన తీరును ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడానికి మేము కూడా సంసిద్ధంగా ఉన్నా మని రాష్ట్రం నుండి అలాగే గుంటూరు తూర్పు నియోజకవర్గం నుండి వైసిపి పార్టీని తరిమేయ దానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని ఈసారి గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరేసి తీరుతామని తెలియచేసారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు గుడి మెట్ల దయారత్నం,గోళ్ళ ప్రభా కర్, ముప్పవరపు భారతి, పొదిలి వెంకటేశ్వర్లు, గొట్టిపాటి బాబు, కాకర్ల విజయ్, ఆడపల వాసు,మహంకాళీ నరసింహ రావు,ఇరిగి ఆరోగ్య, కటారి సాంబశివరావు, నాయుడు మధు,చిన్నబాల కోటయ్య,పొదిలి రమేష్,కుమార్,ఉప్పుటూరి వెంక టేష్, హఫీజ్, అన్వర్, ఉప్పు శ్రీను జనసేన నాయకులు:- కొండూరు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్న ఆర్టీసీ సిబ్బంది



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణం అంబేద్కర్ సెంటర్ సర్కిల్ పరిధిలో ఆర్టీసీ బస్సులను డ్రైవర్లు ఎక్కడపడితే అక్కడ నిబంధనలు పాటించకుండా నిలుపుదా చేయటంతో తీవ్ర ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. దీంతో వాహన చోధకులు ఇబ్బందులు పడుతున్నారు. నెట్టుడు బండి, కొబ్బరి కాయల వ్యాపారులు రోడ్లపైనే ఆక్రమించి వ్యాపారం చేయడంతో అంతరాయం ఏర్పడుతుంది. మున్సిపల్, పోలీస్ అధికారులు సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి.

# మీలో ఒకడిగా వస్తున్నా... మీరే నా భరోసా

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : విజ్ఞాన్ మహోత్సవ్‌లో " సుందరం మాస్టర్" యూనిట్ సందడి విజ్ఞాన్స్ విద్యాసంస్థల్లో ఇంజినీ రింగ్ పూర్తి చేసిన నేను... సినీ హీరోగా మీ ముం దుకు మీలో ఒకడిగా వస్తున్నాని, మీరే నా భరోసా నని సినీ యాక్టర్ హర్ష చెముడు (వైవా హర్ష) అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జరుగుతున్న జాతీయస్థాయి విజ్ఞాన్స్ మహోత్సవ్%--%2కె24లో భాగంగా రెండో రోజు " సుందరం మాస్టర్ " సినిమా యూనిట్ సందడి చేసింది. సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా హీరో హర్ష చెముడు, డైరక్టర్ కళ్యాణ్ సంతోష్, మ్యూజిక్ డైరక్టర్ చరణ్ పాకాల, ప్రొడ్యూ సర్ సుధీర్‌లు విజ్ఞాన్స్ మహోత్సవ్‌కు విచ్చేసారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సినిమా హీరో హర్ష చెముడు మాట్లాడుతూ విద్యార్థులు ఏదైనా కొత్తగా ప్రయత్నించాలంటే గ్రాడ్యుయేషన్



సమయయే సరైనదన్నారు. తాను ఇంజినీరింగ్ చదివేటప్పుడు ఏదో ఒకరోజు నేను కూడా ఇలాంటి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా రావాలని అనుకున్నాను. 10 సంవత్సరాల తర్వాత నేను మీ ముందుకు అతిథిగా రాగలిగానని వెల్లడించారు. మీ మీద మీకు నమ్మకం ఉండాలని, మీకు ఏది అనిపిస్తే అదే చేయాలన్నారు. ఒకేసారి పెద్ద పెద్ద లక్ష్యాలను ఎంచుకోకుండా.... మొదట చిన్న చిన్న లక్ష్యాలను నిర్ణయించుకుని... తర్వాత తర్వాత పెద్ద లక్ష్యాను నిర్దేశించుకోవాలని విద్యార్థులకు సూచిం చారు. తన సినీ జీవితంలో ఇంకా సాధించాల్సింది చాలా ఉందని విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులందరూ సుందరం మాస్టర్ సినిమాను ఆదరించి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. డైరక్టర్ కల్యాణ్ సంతోష్ మాట్లాడుతూ బ్యాక్ బెంచ్ విద్యార్థులకు, తోటి స్నేహితులకు సపోర్ట్‌గా నిలిస్తే... వారు ఏదో ఒకరోజు అద్భుతాలు సృష్టిస్తారని పేర్కొన్నారు. ఈ సినిమా తన మనసుకు బాగా దగ్గరైన సినిమానని తెలియజేసారు ఈ సినిమాలో కామెడీ, ఎమోషన్స్, డ్రామా ప్రేక్షకులందరికీ నచ్చుతాయన్నారు. ఈ సినిమాలో తన పాత్ర ఇప్పటివరకు చేసిన పాత్రల కంటే వైవిధ్యభరితమైనదని తెలియజేసారు. అనంతరం సుందరం మాస్టర్ సినిమా యూనిట్ విద్యార్థులతో సెల్ఫీలు దిగారు.

## గుంటూరు పశ్చిమలో జనంలోకి జనసేన కార్యక్రమం ప్రారంభం



గుంటూరు, మేజర్ న్యూస్ : జనసేన అధినేత పవన్ కల్యాణ్ విధానాలను వివరించి ప్రజలను చైతన్య వంతులను చేయడమే లక్ష్యంగా, జనంలో జనసేన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం జనసేన పార్టీ పశ్చిమ సమన్వయకర్త బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శు క్రవారం 49వ డివిజన్ వేలాంగిని నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మద్దిరాల మ్యాని, జనసేన పార్టీ టౌన్ ప్రెసిడెంట్ నేరెళ్ల సురేష్, 49 డివిజన్ అధ్యక్షులు అశోక్, ఇతర డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# పంట రుణాలకు సిబిల్ లింక్...బ్యాంకర్ల కొత్త నిబంధన



గుంటూరు.. మేజర్ న్యూస్ : పంటల సాగుకు బ్యాంకుల్లో రుణం పొందాలనుకుంటున్నారా? అయితే సిబిల్ (లావాదేవీల ఆర్థిక క్రమశిక్షణ) స్కోర్ ఉంటేనే రుణం అందుతుంది.. లేదంటే తిరస్కరిస్తారు. రైతుల కు పంట రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు పెట్టిన కొత్త నిబంధన ఇది. ప్రస్తుతం వానాకాలం సీజన్‌లో పంట రుణాల కోసం వాణిజ్య బ్యాంకుల వద్దకు వెళ్లిన రైతులకు బ్యాంకర్లు కొత్త మెలిక పెట్టారు. రూ.1లక్ష లోపు పంట రుణాలను మాఫీ చేస్తామని ఐదేళ్ల క్రితం ప్రభు త్వం ఇచ్చిన హామీతో బ్యాంకులకు సకాలంలో రుణాలు చెల్లించని రైతులకు సిబిల్ పేరుతో ఇప్పుడు కొత్త కష్టా లు వచ్చిపడ్డాయి. రుణగ్రహీతల ఆర్థిక క్రమశిక్షణకు ఇది సరైన మార్గమే అయినా, వాణిజ్య అవసరాలకు పె ట్టిన నిబంధనను పంట రుణమాఫీకి వర్తింపజేయడం తో రైతులు పెట్టుబడి కోసం ఇబ్బంది పడుతున్నారు.

**కొత్తగా అమలులోకి నిబంధన**

వ్యాపార, వాణిజ్య, గృహనిర్మాణ అవసరాలకు ఇచ్చే రుణాలకు తప్ప పంట రుణాలను సిబిల్‌తో సంబంధం లేకుండా బ్యాంకులు రైతులకు మంజూరు చేసేవి. ఈ ప్రక్రియలో కొన్ని బ్యాంకులు పట్టాదారు పాస్‌పుస్తకాల ను బ్యాంకులోను ఉంచుకొని రుణాలు ఇవ్వగా, ఇంకొ న్ని బ్యాంకులు కేవలం పట్టాదారు పాస్‌పుస్తకంపై స్టా ంప్ వేసి తిరిగి దాన్ని రైతులకే ఇచ్చేవారు. పట్టా దారు పాస్‌పుస్తకంలో సదరు రైతు పేరిట ఉన్న భూ విస్తీర్ణం పరిమితి మేరకు బ్యాంకర్లు పంట రుణాలను ఇస్తారు. అయితే బ్యాంకుల నిబంధనల ప్రకారం రైతులు పంట రుణాలు పొందిన నాటి నుంచి ఏడాది లోపు రుణాలను వడ్డీ సహా తీర్చాలి. అయితే ప్రభు త్వం రుణ మాఫీ ప్రకటిస్తుందనే ఉద్దేశంతో కొందరు రైతులు కనీసం వడ్డీ కూడా చెల్లించలేదు. ఫలితంగా సదరు రైతుకు సిబిల్ స్కోర్ తగ్గింది. పైగా వరుస మూడేళ్లు లావాదేవీలు లేని ఖాతాలు ఎన్‌పీ(నో ప్రొటెక్ట్) పరిధిలోకి వెళ్తున్నాయి.

**జామీను కూడా?**

పంట రుణాలు పొందడానికి బ్యాంకర్లు సిబిల్‌తో పాటు కొత్త కొర్రీని కూడా జోడించినట్లు తెలుస్తోంది. ఇదివరకైతే సంబంధిత రైతు పట్టాదారు పాస్‌పుస్తకం, వన్‌బీ, పహణీని రుణ దరఖాస్తు ఫారానికి జతపరిస్తే సరిపోయేది. భూ విస్తీర్ణాన్ని బట్టి పరిమిత మేరకు పంట రుణాలను బ్యాంకర్లు ఇచ్చేవారు. కాగా, తాజాగా పంట రుణాలకు వీటితో పాటు జామీను (పూచీకత్తు) ను కూడా ఇవ్వాలని షరతు పెడుతున్నట్లు సమాచారం. పంట రుణం పొందాలంటే కుటుంబ సభ్యుల్లో వారసులైన వారు లేదా ప్రభుత్వ ఉద్యోగులతో నైనా జామీను సంతకం చేయించే నిబంధనను అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**సిబిల్ ఎలా సా?ధ్యం?**

పంట రుణాలకు సిబిల్ ఎలా సా?ధ్యమని పలువురు ప్రశ్నిస్తున్నారు. పంటల సాగుకు బ్యాంకుల్లో రైతులు తీసుకున్న పంట రుణాలను మాఫీ చేస్తామని రాజకీ య పార్టీలు పోటీపడి ప్రకటిస్తుంటే సహజంగా ఏ రైతు కూడా బ్యాంకులో తెచ్చుకున్న పంట రుణ అప్పు ను తీర్చాలనుకోడు. ప్రభుత్వం చెల్లించేంత వరకు వేచి చూస్తారు. ఈ క్రమంలో వరుసగా మూడేళ్లు రుణం రీషెడ్యూల్ కాకున్నా, కనీసం వడ్డీ కూడా చెల్లించని పక్షంలో ఆ రైతు ఖాతా ఎన్‌పీ(నో ప్రొటెక్ట్) పరిధిలోకి చేరుతున్న పరిస్థితుల్లో సదరు రైతుకు సిబిల్ స్కోర్ ఎలా వస్తుందనేది కొందరి వాదన. ఏది ఏమైనా పంటరుణాలకు బ్యాంకర్లు కొత్త కొత్త నిబంధనలు పెడుతుండటంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిబిల్‌తో సంబంధం లేకుండా రైతులకు పంట రుణాలను రీషెడ్యూల్ చేయాలి. ముందస్తు ప్రకటనలు చేయకుండా వానాకాలం సీజన్‌లో ఉన్న ఫళంగా పంట రుణాలకు సిబిల్‌తో ముడిపెట్టడం భావ్యం కాదు. సిబిల్‌కు ముడిపెట్టి బ్యాంకులు రుణాలు ఇవ్వకపోతే రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తారు. దీంతో ఆర్థిక భారం పడుతుంది. రైతుల పంటరుణాల సమస్యపై లీడ్ బ్యాంక్ మేనేజర్ స్పందించి పరిష్కరించాలి..

## గుంటూరు ఇది శాసనసభ్యులు కిలారిని కలిసిన పోలీస్ అధికారులు



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు చేబ్రోలులలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పొన్నూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ భాస్కర్, పొన్నూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు చేబ్రోలు ఎస్సై గిరిబాబు లు శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేశారు. శాంతిభద్రతలు సక్రమంగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని వారిని కోరారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరింత దగ్గర అవ్వాలని వారిని కోరారు.

## తెనాలి ఎంపిడిఓగా శిల్ప



తెనాలిరూరల్, మేజర్ న్యూస్: తెనాలి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కె.శిల్ప శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.కృష్ణ జిల్లా కంచకచర్ల మండల ఎంపిడిఓగా పని చేస్తూ బదలీపై ఇక్కడికి వచ్చారు.కొత్తపేటలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టి అనంతరం స్థానిక శాసన సభ్యులు అన్నాబ త్తుని శివకుమార్ ని మర్యా దపూర్వకంగా కలిశారు.

## పట్టాభిపురం సిఐగా విజయచంద్ర



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు పట్టాభిపురం సిఐగా ఎస్ విజయ చంద్ర శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై 2007 బ్యాచ్ కి చెందిన ఆయన సిఐగా 2016లో పదోన్నతి పొందారు. గతంలో చిలకలూరిపేట రూరల్, సత్తెనపల్లి టౌన్, గుంటూరు ఎస్.బి, రేపల్లె టౌన్ తదితర పోలీస్ స్టేషన్స్ లో విధులు నిర్వహించారు. శాంతిభద్రతలు పరిరక్షణ, మహిళల భద్రత, విజిబుల్ పోలీసింగ్ తదితర అంశాలపై దృష్టి సారిస్తానని సీ ఐ పేర్కొన్నారు.

## రూరల్ సిఐగా వెంకటేశ్వర్లు



తెనాలిరూరల్,మేజర్ న్యూస్: రూరల్ సిఐగా టి.వెంకటేశ్వర్లు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న సిఐ శ్రీనివాసరెడ్డి బాపట్ల స్పెషల్ బ్రాంచ్‌కు బదలీ అయినారు. ఈయన ఒంగోలు ఒకటవ పట్టణంలో సిఐగా పనిచేస్తూ ఎన్నికల బదిలీలలో భాగంగా తెనాలి రూరల్ సిఐగా విచ్చేశారు. అనంతరం స్థానిక శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.సిఐగా విచ్చేసిన వెంకటేశ్వర్లును స్టేషన్ సిబ్బంది, పలువురు అభినందించారు.

## వ్యాపారస్తులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలి...కార్మిక శాఖ అధికారి సాయి జ్యోతి



పొన్నూరు మేజర్ న్యూస్ : వ్యాపారస్తులు తప్పనిసరిగా లైసెన్సు తీసుకోవాలని పొన్నూరు కార్మిక శాఖ అధికారి సాయి జ్యోతి తెలిపారు. ఆమె కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ దుకాణాలు సంస్థల చట్టం 1988 ప్రకారం వ్యాపారం చేసే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కలిగి ఉండాలన్నారు. సొంత దుకాణాలు సంస్థలు సైతం లైసెన్సులు పొందాల్సి ఉంటుందన్నారు. లైసెన్సు నమోదు ఈనెల 29 లోపు చేసుకోవాలని సూచించారు. ఈ విషయమై పట్టణంలోని పలు వర్తక వాణిజ్య సంఘాల నాయకులతో ఆమె మాట్లాడారు. హోటళ్లు, టీ స్టాల్స్, మెకానిక్ షాపులు, మెడికల్ షాపులు, కిరాణా దుకాణాలు, ఫ్యాన్సీ దుకాణాలు తదితర వ్యాపారులు చేసేవారు తప్పకుండా లైసెన్సు పొంది ఉండాలన్నారు. అలాగే లైసెన్స్ కాలం పూర్తి అయిన వారు రెన్యువల్ చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ లేకుండా వ్యాపారాలు నిర్వహించడం చట్టరీత్యా చర్యలకు బాధ్యులు అవుతారని హెచ్చరించారు. కావున ఆయా వ్యాపార సంఘాల వారు తమ సంఘంలోని వ్యాపారుల చేత రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయించాలని కోరారు.

# సందడి సందడిగా విజ్ఞానోత్సవ్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఇంట్రో....ఒకటి కాదు.. రెండు కాదు... ఏకంగా 75 ఈవెంట్లు. కనుచూపు మేర ఎటువైపు చూసినా విద్యార్థులు క్రీడా సంబరాల్లో మునిగిపోయారు. బాస్కెట్‌బాల్, ఖోఖో, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, చెస్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్... ఇలా ఒకటేమిటి అనేక విభాగాల్లో విద్యార్థులు అద్భుత ప్రదర్శనలతో ఉర్రూతలూగించారు. ఒకరితో ఒకరు నువ్వా నేనా అన్నట్లు పోటీపడి విజయాలు సాధిస్తున్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్



యూనివర్సిటీలో జరుగుతున్న జాతీయస్థాయి విజ్ఞాన్ మహోత్సవ్–2కె24 పోటీలు విద్యార్థులను ఆసాంతం అబ్బురపరిచింది. జీవితంలో కష్టపడి పనిచేయడంతో పాటు బాగా కృషి చేసిన వారే ఉన్నత స్థానాలను అధిరోహిస్తారని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్



యూనివర్సిటీలో జాతీయ స్థాయి విజ్ఞాన్స్ మహోత్సవ్ కార్యక్రమం రెండో రోజు శుక్రవారం సందడి సందడిగా సాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ మీ కలల సాకారానికి అంకితభావంతో కృషి చేస్తే ఉన్నతంగా ఎదిగే శక్తి సామర్థ్యాలు మీలో ఉన్నాయని అన్నారు. ఇది సాధించలేనేమో అనే భయం, సందేహాలకు జీవితంలో ఎప్పుడూ కూడా తావివ్వొద్దని సూచించారు. డబ్బుతో సాధించలేనివి ఎన్నో ప్రేమ, మన్నింపు, ధైర్యంతో సాధించవచ్చని పేర్కొన్నారు. క్రీడలు శరీరక ఉల్లాసానికే కాకుండా మానసిక ఉల్లాసానికి కూడా దోహదపడుతాయని అన్నారు.



శారీరక, మానసిక ధృఢత్వంతో పాటు స్నేహ సంబంధాలు మెరుగుకు క్రీడలు దోహదం చేస్తాయన్నారు. చదువుతో పాటు క్రీడలు, సృజనాత్మకత అంశాలపై ప్రావీణ్యం సాధించినప్పుడే సంపూర్ణ విద్యార్థులు అవుతారని పేర్కొన్నారు. అనంతరం నేటి ముగింపు కార్యక్రమానికి గౌరవ అతిథిలుగా ఇండియన్ నేషనల్ క్రికెట్ టీమ్ మాజీ సెలక్టర్, క్రికెటర్ ఎమ్మెస్కే ప్రసాద్, ఇండియన్ ఫిల్మ్ యాక్టర్ కిరణ్ అబ్బవరం, ఇండియన్ స్క్రీన్



రైటర్ బుర్రా సాయి మాధవ్‌లు రానున్నారని తెలియజేసారు.

**పోటాపోటీగా క్రీడలు**

జాతీయ స్థాయి విజ్ఞాన మహోత్సవ్‌లో భాగంగా నిర్వహిస్తున్న పోటీల్లో విద్యార్థులు నువ్వా నేనా అన్నట్లు పోటీపడుతున్నారు. అథ్లెటిక్స్‌లో భాగంగా 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్ల పరుగు పందేలను నిర్వహించారు. వీటితో పాటు వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్, టేబుల్ టెన్నిస్, చెస్ పోటీలను నిర్వహించారు. విజ్ఞాన్ మహోత్సవ్‌లో భాగంగా నిర్వహిస్తున్న పోటీలన్నీ కూడా సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి. నేడు ఫైనల్స్ మ్యాచ్‌లు జరగనున్నాయి.



**ఆకట్టుకున్న ప్రదర్శనలు**

తరగతి గదుల్లో పుస్తకాలతో కుస్తీ పడుతున్న విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగిన కళలు, సృజనాత్మక నైపుణ్యాలకు పదును పెడుతూ మూడు రోజుల పాటు జరగనున్న పోటీల్లో రెండోరోజు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు సోలో సాంగ్స్, లఘు నాటికలు, రెట్రో డాన్స్ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కళాకారులు పలు నృత్య రూపకాలకు



అనుగుణంగా నర్తించి మంత్రముగ్ధుల్ని చేశారు. ముఖ్యంగా జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఓలలాడించాయి. వీటితోపాటు కల్చరల్స్, లిటరరీ, ఫైన్ ఆర్ట్స్, ఫ్యాషన్ స్కెచ్చింగ్ పోటీల్లో విద్యార్థులు సత్తాచాటారు. జాతీయ స్థాయి విజ్ఞాన్ మహోత్సవ్‌లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాళ్లు విద్యార్థులను ఆకర్షించాయి. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యా



సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## షర్మిల మాటలకు చంద్రబాబుకు సంబంధం ఏమిటి? - మన్నవ మోహనకృష్ణ

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 2019 లో కోడి కత్తి డ్రామా ఆడి అధికారం చేజిక్కించుకున్న ముఖ్యమంత్రి జగన్ ఇప్పుడు ఫ్యామిలీ డ్రామాకు తెర లేపారు. ఆయన ఎన్ని వేషాలు వేసినా జగన్ని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు మన్నవ మోహనకృష్ణ గారు అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైయస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ తరఫున రాజకీయ పోరాటం చేస్తూ ఉంటే సీఎం జగన్, సజ్జల రామకృష్ణారెడ్డి, వైసీపీ నేతలు ఆమెను చంద్రబాబే జగన్ పైకి ప్రయోగించాడని చెప్పడం చూస్తూవుంటే వాళ్లకి



పూర్తిగా మతి పోయిందా అనే సందేహం కలుగుతుందని మన్నవ మోహనకృష్ణ అన్నారు. ముఖ్యమంత్రి జగన్ కి ఆయన చెల్లికి, తల్లికి మధ్య ఉన్న విభేదాలకు చంద్రబాబుకు సంబంధం ఏమిటో వారే చెప్పాలని మన్నవ మోహనకృష్ణ డిమాండ్ చేశారు. నేను జగనన్న వదిలిన బాణాన్ని అంటూ జగన్ జైల్లో ఉన్నప్పుడు 2014 ఎన్నికల ముందు పాదయాత్ర చేసిన షర్మిల, తల్లి విజయమ్మ, షర్మిల భర్త అనిల్ రాష్ట్రమంతా ప్రచారం చేసిన వాళ్లని పట్టించుకోకుండా వాళ్లని పక్కన పెట్టింది మీరు కాదా అని ప్రశ్నించారు. అంతా చేసిన షర్మిలను ఎందుకు పక్కన పెట్టారో, ఆఖరికి సొంత తల్లిని కూడా ఎందుకు పక్కన పెట్టారో జగన్ చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి జగన్ తన స్వార్థం రాజకీయాల కోసం కుటుంబాలను చీల్చి చంద్రబాబుపై, టిడిపి పై పడి విమర్శించడం జగన్ రెడ్డికి అతని నీలి మీడియాకు అలవాటుగా మారిందని మన్నవ మోహనకృష్ణ స్పష్టం చేశారు.

# సానుకూల ఆలోచనలు మానవ విలువులకు అద్దం



## నాస్తికోద్యమానికి గోరా అందించిన సేవలు అమూల్యం

### జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ :** సానుకూలంగా ఆలోచించే ఏ వ్యక్తి అయినా దేవుడు ఉన్నాడు, లేడు అనే విషయంతో సంబంధం లేకుండా సమాజంలోని వ్యక్తుల ప్రయోజనాల కోసమే పనిచేస్తారని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. భారతదేశ నాస్తికోద్యమ పితామహుడు గోపరాజు రామచంద్రరావు (గోరా) ఐదు దశాబ్దాల క్రితం 1972లో రచించిన ఆంగ్ల పుస్తకం "పాజిటివ్ అథీజం" తెలుగు అనువాదాన్ని బెంజ్ సర్కిల్ సమీపంలోని నాస్తిక కేంద్రంలో శుక్రవారం జరిగిన సభలో కలెక్టర్ డిల్లీరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ భారతదేశ నాస్తికోద్యమానికి గోరా ఒక గొప్ప చిరునామాగా నిలిచారన్నారు. దైవత్వం అనేది వ్యక్తులకు ఆపాదించడాన్ని వ్యతిరేకించడమే నాస్తికత్వానికి ఆలంబన అని గోరా గాఢంగా నమ్మేవారన్నారు. సమాజంలోని వ్యక్తుల ప్రయోజనాలను కాపాడలేని వారిని విగ్రహాల రూపంలో ఆరాధించడం తప్పుడు అభిప్రాయమని నమ్మిన ఎంతోమందిని ఆ రోజుల్లోనే గోరా చాలా ప్రభావితం చేశారని గుర్తు చేశారు. అంతిమంగా సంఘ ప్రయోజనాలను కాపాడటమే నాస్తికత్వానికి ఉన్న అతి పెద్ద లక్ష్యంగా ఆయన సాగించిన ఉద్యమం నేటికీ నిరాఘాటంగా కొనసాగడం, ఈ ఉద్యమాన్ని వారి కుటుంబ సభ్యులు మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమన్నారు. సమాజంలో మనుషులకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఆ సమస్యకు పరిష్కారం వెతికేందుకు హేతుబద్ధంగా ఆలోచించడమే నాస్తికత్వానికి పునాది అన్నారు. హేతుబద్ధత లేకుండా ఆలోచించి సమస్య పరిష్కారం కాని పక్షంలో ఏదో ఒక అతీంద్రియ శక్తి ఉందని నమ్మడమే ఆస్తికత్వమని దశాబ్దాల క్రితమే గోరా సమాజంలో చైతన్యం తెచ్చేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. సాధ్యమైనంత వరకు స్వతంత్ర భావాలతో జీవితాన్ని, ముఖ్యంగా ఆర్థిక పరంగా మన మీద మనమే ఆధారపడాలన్నదే నాస్తికత్వం ముఖ్య ఉద్దేశ్య మన్నారు. ప్రతి మానవుడు తన దైనందిన జీవితంలో చేసే పనులకు వాస్తవికతను జోడించి ఆలోచిస్తే అర్థమౌతుందని, ఫలితం మనం చేసే పనులద్వారా జరుగుతుందని అప్పుడు దైవం దేవుడు అనే మాటలపై ఆలోచన ఉండదన్నారు. ఈ క్రమంలోనే కొంతమంది వ్యక్తులు తాము దైవాంశ సంభూతులమని నమ్మించేందుకు చేసిన ఎన్నో ప్రయత్నాలను నాస్తిక వాదం తిప్పి కొట్టడం, సమాజంలో నాస్తిక వాదాన్ని పెంపొందించేందుకు, ప్రజల్లో చైతన్యం నింపేందుకు జరుగుతున్న కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగాలని నాస్తిక సమాజ సభ్యులకు సూచించారు. సమాజాన్ని నాస్తిక వాదం వైపు మొగ్గేలా ప్రభావితం చేసిన గత శతాబ్దపు నాస్తికవాద ఉద్దండులు త్రిపురనేని రామస్వామి, గోపీచంద్, కొడవటిగంటి కుటుంబరావు, గుడిపాటి వెంకటాచలం లాంటి ఎంతోమంది గొప్ప రచయితలు శతాబ్దాల కాలంగా చేస్తున్న ప్రయత్నాలను నేటి తరంలో కూడా మరి కొంతమంది సమాజ శ్రేయోభిలాషులు సమాజంలో నాస్తిక వాదాన్ని పెంపొందించి విజ్ఞాన సమాజం కోసం కృషిచేస్తున్నారని వివరించారు. గోరా సిద్ధాంతాన్ని ఆచరణ లో పెడుతూ సానుకూల నాస్తికత్వాన్ని ఆచరిస్తూ సమాజానికి సేవల ద్వారా సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలన్నారు.

**జీవితం ధన్యమైంది: డా. జి.సమరం**

పుస్తక అనువాద కర్త డా. జి.సమరం మాట్లాడుతూ నాస్తికత్వాన్ని జీవిత విధానంగా మలుచుకుని ఎంతో శ్రమించి గోరా పాజిటివ్ ఏథీజం పుస్తకాన్ని రచించారని ఆయన భావాలకు అద్దం పట్టేలా తెలుగులో అనువదించే అవకాశం రావడంతో జీవితం ధన్యమైందని భావిస్తున్నానన్నారు. సామాజిక సమానత్వం మనిషి స్వేచ్ఛ ఆర్థిక సామాజిక వ్యవస్థల మార్పునకు నాస్తికత్వం దోహదపడుతుందన్నారు. కార్యక్రమం లో గోరా కుటుంబ సభ్యులు డా. మారు, జి.రష్మి, జి.నియంత, ఆంధ్ర ఆర్ట్ అకాడమీ కార్యదర్శి గోళ్ళ నారాయణ రావు, ప్రముఖ నాస్తికులు నార్నే వెంకట సుబ్బయ్య, మోతుకూరి అరుణ్ కుమార్, స్వాతంత్ర సమర యోధులు మోతుకూరి వెంకటేశ్వర రావు, గోరా అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు ప్రణాళికాయుతంగా ఏర్పాట్లు





**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ :** త్వరలో జరగనున్న ఎన్నికల నిర్వహణకు సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రణాళికాయుతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుంచి చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా.. ఎన్నికల సన్నద్ధత కార్యకలాపాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, విజయవాడ మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, విజయవాడ ఆర్డీవో బీహెచ్ భవానీ శంకర్, డీఆర్వో వి.శ్రీనివాసరావు, డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి తదితరులతో కలిసి హాజరయ్యారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలు, ఓటర్ల తుది జాబితా ప్రచురణ అనంతరం వివిధ ఫారాల పరిష్కారం, అర్హులైన వారిని ఓటర్లుగా నమోదు, పోలింగ్ స్టేషన్లు-కనీస వసతుల కల్పన, పోలింగ్ సిబ్బంది నియామకం, శిక్షణ తదితర అంశాలపై సీఈవో వివిధ సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాలోని సన్నద్ధతా కార్యకలాపాలను కలెక్టర్ డిల్లీరావు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. క్షేత్రస్థాయి అధికారులతో పటిష్ట సమన్వయంతో ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మార్గదర్శకాలకు అనుగుణంగా వివిధ ఫారాల పరిష్కారంపై చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. జనవరి 24, 27, 30 తేదీల్లో అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్ల (ఏఎల్ఎంటీ)కు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. పోల్, ఎంసీసీ, ఐటీ అప్లికేషన్స్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. సమావేశంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్, ఎలక్షన్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధం బహిరంగ సభను జయప్రదం చేయండి



**కంచికచర్ల ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల శంఖారావం పూరించిన సిద్ధం బహిరంగ సభకు వైసీపీ కార్యకర్తల ప్రతి ఒక్కరు సంసిద్ధం కావాలని పట్టణ వైసీపీ అధ్య క్షులు ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు శుక్రవారం పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా దెందులూరులో శనివారం 3 గంటలకు జరిగే ఈ బహిరంగ సభకు వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కోడిపందాల శిబిరంపై పోలీసుల దాడి



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చిన్నముత్తేవి గ్రామ సమీపంలో అయ్యంకి గ్రామం వెళ్లే మురుగు కాలువ గట్టుపై శుక్రవారం కోడిపందాలు నిర్వహిస్తున్నంగా కూచిపూడి ఎస్సై డి సందీప్ ఆకస్మికంగా దాడి చేసి నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో 15 మంది వ్యక్తులతో పాటు రెండు కోళ్లు, ఆరు మోటార్ సైకిళ్ళు, సెల్ఫోన్లతో పాటు, 23,200 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు కూచిపూడి ఎస్సై డి సందీప్ తెలిపారు.

# వర్తక వ్యాపార సంస్థలకు లైసెన్స్ తప్పనిసరి..



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్ :** లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఉపకార్మిక కమిషనర్ సిహెచ్ ఆషారాణి హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ దుకాణాలు, సంస్థల చట్టం 1988 కింద వ్యాపార సంస్థలు తప్పనిసరి లైసెన్స్‌పై శుక్రవారం నగరంలోని సూర్యారావు పేట ఉపకార్మిక కమిషనర్ వారి కార్యాలయంలో వ్యాపార సంస్థలు, దుకాణాలకు తప్పనిసరి లైసెన్స్ పై వర్తక యాజమాన్య సంఘాలతో ఉపకార్మిక కమిషనర్ సిహెచ్ ఆషారాణి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మిక కమిషనర్ ఆదేశాల మేరకు నగరంలోని వ్యాపార సంస్థలు, దుకాణాల యాజమాన్య సంఘాలతో తప్పనిసరి లైసెన్స్ పై అవగాహన కల్పించాలని ఆదేశించారన్నారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ దుకాణాలు, సంస్థల చట్టం 1988 కింద వ్యాపార సంస్థలు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. దీనిలో భాగంగా కార్మిక చట్ట ప్రకారం లైసెన్స్ లేకుండా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే వారిపై కార్మిక చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఆదేశించారు. ఈనెల 29తేదీ లోగా వ్యాపార సంస్థలు / దుకాణాల యాజమాన్యాలు రిజిస్ట్రేషన్/ లైసెన్స్ తప్పనిసరిగా పొందాలని ఉపకార్మిక కమిషనర్ సిహెచ్ ఆషారాణి అన్నారు. సమావేశంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కె. విద్యాధరరావ్, ఫర్నీచర్ అసోసియేషన్ అధ్యక్షులు ఇ. ధామోదరరావు, సత్యనారాయణపురం వర్తక సంఘం సెక్రటరీ ఎన్ గోపాల కృష్ణ, కార్మిక శాఖ అధికారులు ఉన్నారు.

## ఘంటా విజయ్ కుమార్‌కు సేవా రత్న పురస్కారం



**నందిగామ, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్:** ప్రముఖ సీనియర్ పాత్రికేయులు డాక్టర్ ఘంటా విజయ్ కుమార్‌కు తెలుగు భాష సేవారత్న పురస్కారంతో సత్కరిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు అన్నారు. ఫిబ్రవరి 5వ తారీఖు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఈ సత్కార కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## పెండ్యాలలో గడపగడపకు మన ప్రభుత్వం



**కంచికచర్ల ఫిబ్రవరి 2 మేజర్ న్యూస్ :** మండలంలోని పెండ్యాల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నందిగామ శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం ఉదయం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్లను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వాల హయాంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయని చెప్పారు. ప్రజలకు నిరంతరం మంచి చేయాలని తపనతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని చెప్పారు. పారదర్శక పాలన అందించడంతో పాటు నిరుపేదల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో లేనన్ని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని కొనియాడారు. పథకాల అమల్లో పక్షపాత వైఖరి చూపకుండా అన్ని వర్గాలకు అర్హతే ప్రామాణికంగా అందిస్తున్నారని తెలిపారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారన్నారు. పేదల మనసెరిగి పాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలపై భారం మోపేలా కేంద్ర బడ్జెట్



**గుడివాడ, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పోరేట్ల సంస్థలకు ఉపయోగమని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఆర్సీపీ రెడ్డి విమర్శించారు. ఈ విషయమై గుడివాడ సీపీఎం కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడ్జెట్లో సంక్షేమ రంగానికి తీవ్రంగా కోత పెట్టారన్నారు. ఎరువులు, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, ఉపాధి హామీ వంటి అనేక పథకాలకు నిధుల్లో భారీగా కోత పెట్టినట్టు చెప్పారు. ఈ బడ్జెట్ పేద ప్రజల మీద పలురకాలుగా భారం మోపేలా ఉందని విమర్శించారు. ఉపాధి హామీ నిధులకు గత బడ్జెట్లో 90 వేల కోట్లు కేటాయిస్తే, ఈ బడ్జెట్ లో కేవలం 60 వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు టీ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన వైసీపీ నేతలు



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ మున్సిపల్ కమిషనర్ గా తొండెపి నుంచి పదోన్నతి బదిలీపై వచ్చి, బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ బాల సుబ్రహ్మణ్యంను పలువురు వైసీపీ నేతలు మర్యాద పూర్వకంగా శుక్రవారం కలిశారు. వీరిలో దుక్కిపాటి శశిభూషన్ తో పాటు జోగా సూర్య ప్రకాశరావు, వెంపల అప్పారావు, కృష్ణమోహన్, వెంకట లక్ష్మీ, ఆంజనేయ ప్రసాద్, నరసింహారావు తదితరులు ఉన్నారు.

## దళితవాడ స్మశానభూమికి నిధులకై ప్రతిపాదనలు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణాజిల్లా, పమిడిముక్కల మండలం, పైడికొండలపాలెం దళితవాడ స్మశానభూమి కొరకు సర్వే నెం.40/1, 40/6బి లోని య.0-87 సెంట్లు భూసేకరణ నిమిత్తం రూ.7,06,187/-లు నిధులు కేటాయించాలని చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ జి. సాయి ప్రసాద్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ ముఖ్యకార్యదర్శిని కోరారు. ఈ మేరకు కృష్ణాజిల్లా కలెక్టర్ రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి. లక్ష్మణరెడ్డికి నివేదికలు సమర్పించారు. పమిడిముక్కల మండలం, పైడికొండలపాలెం దళితవాడలో 175 కుటుంబాలవారు గత 40 సంవత్సరాలుగా మృతదేహాలను ఖననం చేసేందుకు పలు ఇబ్బందులు పడుతున్నారు. గత అనేక సంవత్సరాలుగా స్మశానభూమి కొరకు పమిడిముక్కల తహాశీల్దారు, అప్పటి నూజివీడు ఆర్.డి.ఓ. ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్నాయి. ఈ విషయమై ఉయ్యూరుకు చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ రాష్ట్ర లోకాయుక్తకు ది.26-07-2023న చేసిన ఫిర్యాదు మేరకు రాష్ట్ర లోకాయుక్త కృష్ణాజిల్లా కలెక్టర్ నివేదిక కోరారు. రాష్ట్ర లోకాయుక్త ఆదేశాలమేరకు చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ జి. సాయిప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ డైరక్టర్, తాడేపల్లి వారు పైడికొండలపాలెం స్మశానభూమి సేకరణ నిమిత్తం రూ.7,06,187/-లు నిధులు మంజూరుకు సాంఘిక సంక్షేమశాఖ ప్రభుత్వ ముఖ్యకార్యదర్శిని నిధులు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదనలు సమర్పించారు.

# జీవనోపాధి నిమిత్తం తోపుడు బళ్ళు పంపిణీ



**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** సింగ్ నగర్ తెలుగుదేశం పార్టీ సెంట్రల్ నియోజకవర్గ కార్యాలయంలో కేశినేని ఫౌండేషన్ సౌజన్యంతో నిరుపేద కుటుంబాలకు జీవనోపాధి నిమిత్తం 10 తోపుడు బళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ పోలిట్ సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొని, వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ సందర్భంగా పేదలకు జీవనోపాధి నిమిత్తం బళ్ళు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని, ఇలాంటి సేవా కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ సమాజానికి చాలా అవసరమని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఇలాంటి సేవా కార్యక్రమాలను సెంట్రల్ నియోజకవర్గంలో ఇప్పటికే మెడికల్ క్యాంప్స్, మొబైల్ అన్న క్యాంటీన్ లు నిర్వహిస్తూ, సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తూనే ఉంటుందని, తెలుగుదేశం పార్టీ అధికారం కోల్పోయిన కూడా, తాను ఏమ్మెల్యే గా లేకపోయినా, ఈ 4సంవత్సరాల 10 నెలలుగా అనేకమంది పేద రజకులకు జీవనోపాధి నిమిత్తం ఇస్త్రీ పెట్టెలు, ఇస్త్రీ బళ్ళు, అలాగే పేద వర్గాల వారికి జీవనోపాధి నిమిత్తం తోపుడు బళ్ళు, బడ్డీ కోట్లు పంపిణీ చేశామని, ఈ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని తెలిపారు. ఈ వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు బతుకే కష్టమైపోయిందని, ఈరోజు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బీసీ వర్గాల వారికి, బలహీన వర్గాల వారికి, మైనారిటీ వర్గాల వారికి జీవనోపాధి నిమిత్తం అనేక పథకాల ప్రవేశపెట్టామని చేతివృత్తుల వారికి అనేక సామాగ్రిని పంపిణీ చేశామని పేర్కొన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చినాక ఈ కార్యక్రమాలన్నీ కొనసాగించకుండా, పేదల బడుగు బలహీన వర్గాల పొట్ట కొట్టారని, అలాగే గత తెలుగుదేశం ప్రభుత్వంలో సబ్సిడీ లోన్లు బీసీ కార్పొరేషన్ ద్వారా ఏస్సీ కార్పొరేషన్ ద్వారా, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా అనేక లక్షల మందికి అందజేసి జీవనోపాధిని కల్పించామని, ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చి, పేరుకే కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని, కానీ ఒక్క రూపాయి కూడా ఆ కార్పొరేషన్ లో జమ చేయకుండా వారిని మోసం చేశారని, కచ్చితంగా రాబోయేది తెలుగుదేశం, జనసేన ప్రభుత్వమేనని, తెలుగుదేశం పార్టీ పథకాలను కొనసాగించే బాధ్యతను జనసేన, తెలుగుదేశం పార్టీలు తీసుకుంటాయని అన్నారు. కేశినేని శివనాద్ మాట్లాడుతూ తాను చేస్తున్న ఈ కార్యక్రమాలకు స్ఫూర్తి బోండా ఉమామహేశ్వరరావు అని చెప్పారు. 2009 సంవత్సరంలోనే అనేకమంది పేదలకు సొంత నిధులతో పెన్షన్ పంపిణీ చేసేవారని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అంటే అతిపెద్ద సేవా సంస్థని చెప్పారు. అధికారంలో ఉన్న లేకపోయినా తెలుగుదేశం పార్టీ తన సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తూ ఉంటుందని ఇది నాటి అన్న నందమూరి తారకరామారావు నుండి నేటి చంద్రబాబు నాయుడు వరకు కొనసాగుతుందని తెలిపారు.

రాబోయే ఎన్నికల్లో సెంట్రల్ నియోజకవర్గంలో బోండా ఉమామహేశ్వరరావు 50వేల పైచిలుక మెజారిటీతో గెలుపొందటం ఖాయమని, ప్రజలంతా కూడా తప్పు తెలుసుకున్నారని, కేవలం 25 ఓట్లతో ఓడిపోయినా బోండా ఉమాని అఖండ మెజారిటీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈనాడు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కలయికతో వైసిపి నేతల్లో వనుకు మొదలైందని, వైసీపీని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో చిత్తుగా ఓడించడమే తమ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో:-తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ఘంటా కృష్ణ మోహన్, మాజీ కార్పొరేటర్ పైడితలసి, అలా తారక రామారావు, పిరియా సోమేశ్వరరావు, దాసరి ఉదయశ్రీ, లబ్బా వైకుంఠం, బత్తుల కొండ,, కంచి ధన శేఖర్, బంగారు నాయుడు, పైడి శ్రీను, దాసరి కనకారావు, చౌదరి సూర్యనార యణ, శేషం రాజు, జన్ వలి, సుల్తానా, గౌసియా పాల్గొన్నారు.



## డ్వాక్రా మహిళలకు ఆసరా చెక్కుల పంపిణీ

**నందిగామ, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్:** పట్టణ శివారు ఆర్.యస్. గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన వైయస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని నాలుగో విడత ఆసరా మంజూరు చెక్కును డ్వాక్రా మహిళలకు అందజేశారు. ముందుగా మహిళలతో కలిసి సీఎం వైయస్ జగన్ చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి రుణం తీర్చుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తానని చెప్పి.. చివర్లో పసుపు- కుంకుమ పేరుతో మహిళలను మోసం చేశారని మండిపడ్డారు. కానీ తర్వాత వచ్చిన వైయస్ జగన్ ప్రభుత్వం నాలుగు దఫాలుగా డ్వాక్రా రుణమాఫీ చేస్తానని చెప్పి.. ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని తెలిపారు. ప్రజలకు ఏ మంచి చేయని వారికి.. ప్రజలను మోసం చేసిన వారికి.. కొన్ని టీవీ ఛానళ్ళు -పత్రికలు, ప్రతిపక్షాలన్నీ ఏకమై ప్రచారం చేస్తున్నాయని... ప్రతి పేద ఇంటికి అభివృద్ధి ఫలాలు అందించిన మీ అన్న జగనన్నకు డ్వాక్రా అక్క చెల్లెమ్మలే కలిసికట్టుగా ప్రచారం చేయాలని.. ప్రతిపక్షాల దుర్మార్గపు, దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని కోరారు. మీ ఇంట్లో మంచి జరిగితేనే ఆశీర్వదించమని జగనన్న కోరుతున్నారని.. జగనన్న ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరు ఆయనకు అండగా నిలవాలన్నారు. డ్వాక్రా మహిళలకు ఆసరా, చేయుత, అమ్మ ఒడి, అక్క చెల్లెమ్మల పేరు మీద ఉచితంగా ఇళ్ల పట్టాలు, చేదోడు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ జగనన్న వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధిని చూసి ఓర్వలేకే సీఎంపై ప్రతిపక్షాల విమర్శలు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్మోహనరెడ్డిపై విమర్శలు చేస్తున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. శుక్రవారం చల్లపల్లి చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో నాలుగో విడత వైఎస్ఆర్ ఆసరా సభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు చల్లపల్లి మండలంలో 9,077 మందికి రూ.8కోట్ల 71 లక్షలు లబ్ది చెక్కును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ పేదల కుటుంబాల్లో విద్యా వెలుగులు నింపేందుకు ఇంగ్లీష్ మీడియం విద్య ప్రవేశపెట్టినా, నాడు - నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చినా టీడీపీ ఓర్వలేక పోయిందన్నారు. లక్షలాది పేదలకు కోట్లాది రూపాయలు లబ్ది కలిగిస్తున్నా తట్టుకోలేక బటన్ నొక్కుడు సీఎం అని ఎగతాళి చేశారని, సీఎం జగన్మోహనరెడ్డి బటన్ నొక్కిన ప్రతిసారి రాష్ట్రంలో కోట్ల మంది పేదల బ్రతుకుల్లో వెలుగులు నిండుతున్నాయన్నారు.

**ఎంపీగా పోటీకి సిద్ధం:** తమ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు ఖచ్చితంగా మచిలీపట్టణం పార్లమెంట్ సభ్యునిగా ఖచ్చితంగా పోటీ చేస్తానని సింహాద్రి రమేష్ బాబు స్పష్టం చేశారు. ఎంపీ టికెట్ కేటాయించిన జగన్మోహనరెడ్డికి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ యువనాయకుడు సింహాద్రి వికాస్ బాబు, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జి కడవకొల్లు నరసింహారావు ప్రసంగించారు. అనంతరం సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం లో ఉర్దూ అకాడమీ డైరెక్టర్ దిల్ షాద్ నజరానా, మేరుగు ఘన్సీరాణి, ఎం డి ఓ, మండలం లోని వివిధ గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ముడా వైస్ చైర్మన్



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** శుక్రవారం కలెక్టరేట్లోని చాంబర్‌లో జిల్లా కలెక్టర్ పి. రాజాబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన మచిలీపట్నం పట్టణాభివృద్ధి సంస్థ (ముడా) వైస్ చైర్మన్ ఎం.వెంకటేశ్వర్లు.

# ఎన్నికల తర్వాత పెట్టిబేడ సర్దుకొని నాని వెళ్లిపోవడం ఖాయం



**గుడివాడ, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల తర్వాత గుడివాడ ప్రజల దెబ్బతో కొడాలి నాని పెట్టిబేడ సర్దుకొని వెళ్ళిపోవడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు జ్యోస్యం చెప్పారు. టీడీపీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో గుడ్లవల్లేరులో 3వ రోజు బాబు ష్యూరిటి భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి టీడీపీ మినీ మేనిఫెస్టో ని తెలియజేశారు. రావి మాట్లాడుతూ గుడివాడలో నాని పని అయిపోయిందని, గ్రామ గ్రామాన ప్రజలందరు ముక్తకంఠంతో చెబుతున్నారన్నారు. మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో దేశ చరిత్రలో నిలిచిపోయేలా వైకాపా అరాచకాలకు పాల్పడిందన్నారు. పరిపాలన చేతకాక సీఎం జగన్ రెడ్డి చేతులెత్తేస్తే, ప్రజలు మూల్యం చెల్లించుకోవలసి వస్తుందన్నారు. టీడీపీ గుడివాడ ఇన్చార్జి వెనిగండ్ల రాము మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించే ఉద్దేశం వైసిపి ప్రభుత్వానికి, పాలకులకు లేవన్నారు. జగన్ శ్రద్ధ అంతా, ఎంత దోచుకోవాలో అన్నదానిపైనే ఉందని విమర్శించారు. కౌతవరం సెంటర్లో రాముకు టీడీపీ జనసేన పార్టీల శ్రేణులు, ప్రజానీకం ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ శాయన పుష్పవతి, మండల టీడీపీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, జనసేన పార్టీ అధ్యక్షుడు తోట చిన్నారి, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు తూము పద్మజ, మండల మహిళా అధ్యక్షురాలు తెల్లాకుల నాగలక్ష్మి, టీడీపీ నాయకులు జంగం మోహన్ రావు, అడుసుమిల్లి చిట్టి బాబు, వల్లభనేని బాబురావు, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, వడ్లమూడి యుగంధర్, వడ్లమూడి దేశపతి, యార్లగడ్డ వెంకన్న, కంచర్ల ప్రకాష్, గూడు నాని, ఎర్లంకి పూర్ణ, మద్దాల జోజి, కొల్లి నాంజి, రెళ్ళ నగేష్, బుర్ర నాగేశ్వరరావు, సమ్మెట సాంబయ్యగౌడ్, రమణ, సందా ప్రసాద్, గణపతి, మరిదు నాగలక్ష్మి నిమ్మగడ్డ శశికళ, దివ్య, జనసేన పార్టీ నాయకులు జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, మండల కార్యదర్శి తూము వెంకటరత్నం, బుల్ల కింగ్, హరి ప్రసాద్, నవీన్ ఇమ్మిడిశెట్టి భాను,చింతా రామకృష్ణ, కొప్పునేని శేష వేణి, మేడ విజయ్, సూరిశెట్టి రాజాబాబు గుడివాడ నియోజకవర్గ టీడీపీ జనసేన ముఖ్య నాయకులు తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ, అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## పట్టణంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ



**నందిగామ, ఫిబ్రవరి 2, మేజర్ న్యూస్:** పట్టణంలో 2వ 9వ, 13వ, 17వ వార్డుల లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు గడపగడపకు కరపత్రాలు పంచుతూ నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ఇవ్వనున్న మంచి పథకాల గురించి వివరించారు.రమణా కాలనీలో గత ప్రభుత్వ హయాములో ఎన్నో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు జరిగాయి కానీ ఈ వైకాపా ప్రభుత్వం గడిచిన ఐదు సంవత్సరాల నుంచి ప్రజలను మభ్య పెట్టడం తప్పితే చేసిందేమీ లేదు.ఎక్కడ వేసిన బొంగలి అక్కడే ఉంది కేవలం ఒక నాలుగు రోడ్లు వెడల్పు చేసినంతమాత్రం అభివృద్ధి అని అన్నారు. పట్టణంలోని ప్రజలంతా ఈ సైకో పరిపాలనను పారదోలడానికి సిద్ధంగా ఉన్నారు.రానున్న ఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతాం అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఏచూరి రాము, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, పట్టణ పోల్ మేనేజ్మెంట్ కోఆర్డినేటర్ శ్రీనివాస చారి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శాఖమూరి స్వర్ణలత, అమ్మినేని జ్వాల ప్రసాదు, కొండూరు వెంకటరమణ, ఏపూరి నాగేశ్వరరావు, దాసరి సత్యం, సీనియర్ నాయకులు శాఖమూరి వంశీధర్, షేక్ కాజా, మనుబోతుల శ్రీరామ్, వడ్డెల్లి సాంబశివరావు, పంగా సతీష్, కుప్పాకుల శ్రీనివాసరావు, కొమరగిరి సత్యనారాయణ, రవితేజ దామాల రవి, దారెల్లి బుజ్జి, అన్నం బుచ్చిబాబు, వీసం జగదీష్, రాటకొండ రమణ, చలమాల కృష్ణ, తంబాలపల్లి వెంకన్న, షేక్ మౌలాలి, షేక్ వద్దండు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ పరిధిలో 7,138 మంది మహిళలకు రూ.24.33 కోట్ల లబ్ది



**నందిగామ, జనవరి 2, మేజర్ న్యూస్:** పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వైయస్ఆర్ ఆసరా నాలుగో విడత వారోత్సవాల్లో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని.. మెప్మా పరిధిలోని మహిళలకు ఆసరా చెక్కును అందజేశారు.. అనంతరం సీఎం వైయస్ జగన్ చిత్రపటానికి డ్వాక్రా మహిళలు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ప్రతిపక్ష నేతగా పాదయాత్ర చేసిన సమయంలో తాను అధికారంలోకి వస్తే దశల వారీగా డ్వాక్రా రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఏప్రిల్ 11, 2019 నాటికి వారు తీసుకున్న రుణాలను ఎంతైతే అప్పు నిల్వ మిగిలి ఉంటుందో.. వాటిని నాలుగు విడతలుగా ఆయా సంఘాలకు చెల్లించేందుకు ఆసరా పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చిందని తెలిపారు. అధికారంలోకి రాగానే సీఎం వైయస్ జగన్ ఆచరణలోకి తీసుకొచ్చారని చెప్పారు.ప్రభుత్వం అంజేస్తున్న ఆసరా సొమ్ముతో మహిళలు స్వయం ఉపాధి దిశగా దృష్టి సారిస్తున్నారని.. దీంతో పాటు స్త్రీనిధి ద్వారా వచ్చిన సొమ్మును జమ చేసుకుని పాడి పశువుల పెంపకం, కిరాణా దుకాణం, గుడ్లు విక్రయించడం, టెంట్లు అద్దెకు ఇస్తూ వచ్చిన డబ్బుతో కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలుస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయండి

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా మధురానగర్‌లో జరుగుతున్నరైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలించారు, జరుగుతున్న కనెక్టింగ్ బ్రిడ్జ్ ఆర్టీసీ ఫౌండేషన్ పనులను ఫిబ్రవరి 5 కల్లా యుద్ధ ప్రాతిపదికన ఫౌండేషన్ పనులను పూర్తి చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-2 శ్రీనివాస్‌కు ఆదేశాలు ఇచ్చారు. తదుపరి 45వ డివిజన్ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు హైవే దగ్గర ఫుడ్ కోర్ట్ పెట్టడానికి అవకాశం చూడమని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. టౌన్ ప్లానింగ్ సిబ్బందికి సితార రోడ్, హైవే పై ఉన్న అనధికార ఆక్రమణలను తొలగించమని ఆదేశాలు ఇచ్చారు. ఫ్లై ఓవర్ కింద ఉన్న కల్వర్టు గ్రిల్స్ పాడైపోవడం చూసి ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో ప్రమాదాలకు గురవ్వకూడదనే ఉద్దేశంతో కల్వర్టుగ్రిల్స్ ని సరి చేయమని అన్నారు, తదుపరి విద్యాధరపురం స్టేడియం ని పరిశీలించారు, పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రమ్మని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణమూర్తికి ఆదేశాలు ఇచ్చారు. తదుపరి నేషనల్ హైవే ప్రాంతంని పరిశీలించి, ఆ ప్రాంతాన్ని మరింత అందంగా మార్చేందుకు కళ్ళకు కనువిందుపరిచేలా ఫౌంటెన్ ను ఏర్పాటు చేసి పచ్చదనం పెంచమని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలో కమిషనర్ గారితో పాటు 45వ డివిజన్స్ స్థానిక కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## స్టాండింగ్ కమిటితో బడ్జెట్ సమావేశం నిర్వహించిన నగర మేయర్

### ప్రతిపాదించిన బడ్జెట్ ను ఆమోదించిన స్టాండింగ్ కమిటీ




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఉన్న కమాండ కంట్రోల్ రూమ్ లో గురువారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, 2024-25 సంవత్సరపు బడ్జెట్ సమావేశాన్ని స్టాండింగ్ కమిటీ సభ్యులతో నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు, నగరాభివృద్ధి రెండిటిని రెండు కళ్ళుగా పరిగణించి 2024-25 సంవత్సరపు బడ్జెట్ను ప్రతిపాదిస్తున్నట్టు తెలిపారు. శాఖధిపతులందరూ తమ శాఖలో 2023-2024 లో కేటాయించిన బడ్జెట్, అయిన ఖర్చులు, వచ్చిన ఆదాయములు, 2024-2025 బడ్జెట్ అంచనాలను స్టాండింగ్ కమిటీ ముందు ఉంచగా, స్టాండింగ్ కమిటీ సభ్యులు, శాఖాధిపతులతో చర్చించి ప్రజా ప్రయోజనాల గురించి అవసరమగు బడ్జెట్ ప్రతిపాదనలు క్షుణ్ణంగా పరిశీలించి ఆమోదించారు.

# సార్వత్రిక ఎన్నికలకు పటిష్టమైన ఏర్పాట్లు

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను పటిష్టంగా నిర్వహించేందుకు జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి రాజాబాబు తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఎంకే మీనా వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఎన్నికల సంసిద్ధత, ఓటర్ల జాబితా నవీకరణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు వివరించారు. జిల్లాలో ఒక పార్లమెంటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1763 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటుచేసినట్లు, వాటిల్లో కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు, దివ్యాంగులు, వయో వృద్ధులైన ఓటర్ల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని, వీరికి అవసరమైన ర్యాంపుల నిర్మాణం కూడా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వీడియోగ్రఫీ, వెబ్ టెలికాస్టింగ్ ఏర్పాట్లు చేస్తామన్నారు. ప్రాంతాల వారీగా వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ సత్వరమే పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు బృందాలను ఎన్నికల వ్యయం నియంత్రణ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు పోలింగ్ అధికారులు, సిబ్బందిని నియమించుటకు చర్యలు తీసుకోవడంతోపాటు వారికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించుటకు



చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో అక్రమ నగదు, అక్రమ మద్యం, ఇతర సామాగ్రి అక్రమరవాణా అరికట్టేందుకు ఎన్ఫోసిమెంట్ ఏజెన్సీల ద్వారా తనిఖీ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డిఆర్ఓ పెద్ది రోజా, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.